


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 10 మే 2025 | 13 పేజీలు




# ప్రజల దరి చేరని..

# ప్రజా పంపిణీ "సన్నబియ్యం"

- నెల ఆరంభమై 10 రోజులైనా గ్రామాలకు చేరని బియ్యం
- ఆశగా ఎదురు చూస్తున్న కొత్త లబ్ధిదారులు
- బియ్యం అందక ప్రజల పరేషాన్
- అరువుగా బియ్యం తెచ్చుకుని కుటుంబ పోషణ

2లో



సూర్య, రాయికల్

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రజా పంపిణీ బియ్యం సకాలంలో గ్రామాలకు చేరకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని గత నెలలో ప్రారంభించింది.ఒక్కొక్కరికీ ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తుంది.

### అంగన్వాడీలలో, ప్రభుత్వ పాఠశాలలో

## అడ్మిషన్లు పెంచాలి

- బడిబాట, అంగన్వాడి బాట నిర్వహించాలి
- 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రానున్న విద్యా సంవత్సరంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.అంగన్వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల పెంపు, పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు తదితర అంశాలపై ఐసిడిఎస్, విద్యాశాఖ సమన్వయ (మిగతా 2లో)





### భూ సమస్యల పరిష్కారానికి

## కట్టుదిట్టమైన చర్యలు



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య ఎలిగేడు

రెవెన్యూ సదస్సుల ద్వారా వస్తున్న భూ సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడు మండలం పైలేట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని (మిగతా 2లో)

### స్వయం సహాయక సంఘాలకు

## బ్యాంక్ రుణాల్లో జిల్లాకు అవార్డ్

- వరుసగా రెండో సారి అవార్డుకి ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా
- ఇందిరా మహిళా శక్తి లక్ష్య సాధనలో రుణాలు కీలకం
- డీఆర్డీఓ, సిబ్బందికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందన

2లో

సూర్య రాజన్న సిరిసిల్ల



# ప్రజల దరి చేరనీ.. ప్రజా పంపిణీ "సన్న బియ్యం"

**సూర్య,రాయికల్**

జిల్లా సివిల్ సప్లై అధికారులు ప్రతి నెల మొదటి వారంలో రేషన్ బియ్యాన్ని జిల్లా కేంద్రాలలోని గోదాముల ద్వారా పట్టణ,గ్రామాలలో రేషన్ దుకాణాలకు లబ్ధిదారుల ప్రకారం బియ్యాన్ని సరఫరా చేస్తుంది.రేషన్ దుకాణాలకు వచ్చిన బియ్యాన్ని లబ్ధిదారులకు డీలర్లు ప్రతినెల 15 రోజుల లోపు పంపిణీ చేస్తారు.తర్వాత మళ్లీ నిల్వ ఉన్న బియ్యం,సరఫరా చేసిన బియ్యం సమాచారాన్ని జిల్లా అధికారులకు చేరవేసి,డీలర్లు మరుసటి నెల కోసం అవసరమైన బియ్యం కోసం డీడీలను ప్రభుత్వానికి పంపడం జరుగ ుతుంది. ఇది ప్రతి నెల పౌరసరఫర శాఖలో జరిగే ప్రక్రియ. కాగా మే మాసంలో ఇంకా గ్రామాలలోని రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా కాకపోవడంతో గ్రామాల్లోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో ప్రజలంతా ప్రభుత్వం అందించే ప్రజా పంపిణీ బియ్యం పైనే ఆశలు పెట్టుకోవడం,నెల ఆరంభమై పది రోజులు గడుస్తున్న బియ్యం రాకపోవడంతో పట్టణ గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**- సన్న బియ్యం కోసం కొత్త లబ్ధిదారుల ఎదురుచూపు..**

రాష్ట్ర ప్రభుత్వం గత నెల నుండి రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేయడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ పట్ల ప్రజలకు మక్కువ ఏర్పడింది.ఒకప్పుడు



ప్రభుత్వం అందించే దొడ్డు బియ్యాన్ని అంతంత మాత్రంగానే తీసుకున్న లబ్ధిదారులు వాటిని అక్రమార్కులకు అమ్మడంతో ప్రభుత్వం రేషన్ బియ్యం అక్రమాలను అరికట్టడానికి పకడ్బందీగా ఏర్పాటు చేసి సన్న బియ్యం పంపిణీ చేపట్టిం ది.అలాగే గత కొన్ని ఏళ్ల నుండి రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించి, నూతన రేషన్ కార్డుల జారీ తో పాటు కొత్త లబ్ధిదారుల బియ్యం కోటాను సైతం అందిస్తుంది. దీంతో కొత్త లబ్ధిదారులు సన్న బియ్యం ఎప్పుడు వస్తాయని ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ నెల ఆరం భమై పది రోజులు కావస్తున్న రేషన్ షాపులకు సన్న బియ్యం రాకపోవడంతో లబ్ధిదారులకు సన్న బియ్యం అందని ద్రాక్షగా మిగులుతుంది.

**- జిల్లా వ్యాప్తంగా అందిన బియ్యం కొంతే..అందాల్సింది చాలా..**

ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా మే నెల కోటా సన్న బియ్యం అందినది కొన్ని గ్రామాలకు మాత్రమే.ఇంకా జిల్లా వ్యాప్తంగా పలు మండలాలలోని గ్రామాలకు సన్న బియ్యం సరఫరా కాలేదు.దీంతో రేషన్ కార్డు లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం పైన ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు అనేకం ఉన్నాయి

**- కుటుంబ పోషణకు అరువుగా బియ్యం.**

సకాలంలో రేషన్ బియ్యం అందకపోవడంతో రేషన్ కార్డు లబ్ధిదారులు కుటుంబ పోషణ కోసం రైతుల వద్దకు వెళ్లి అరువుగా బియ్యాన్ని తీసుకొచ్చి పోషణ కొనసాగిస్తున్నామని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తున్నదనే నేపథ్యంలో తాము ఇతరుల నుండి బియ్యాన్ని కొనుగోలు చేయలేదని,దీంతో ఇంట్లో బియ్యం లేక ఇతరుల వద్ద ఆరువుగా బియ్యాన్ని తెచ్చుకోవడం జరుగుతున్నదని పలు గ్రామాల ప్రజలు పేర్కొన్నారు.

**- ఆలస్యమైనా.. అందరికీ సన్నబియ్యం పంపిణీ**

నూతన లబ్ధిదారుల కోటా పెంచడంతో మే నెల రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సకాలంలో అందలేదనీ, ప్రజలు ఆందోళన చెందవద్దని రెండు మూడు రోజుల్లో గా అన్ని దుకాణాలకు సన్నబియ్యం సరఫరా జరుగుతుందని రెవెన్యూ పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొంటున్న ప్పటికీ ప్రజల్లో ఆందోళన నెలకొన్నది.ఇప్పటికైనా ప్రభుత్వం,జిల్లా ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన సన్న బియ్యం రేషన్ దుకాణాలకు సరఫరా అయ్యే విధంగా చూడాలని,అలాగే నూతన లబ్ధిదారులకు సైతం బియ్యం అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడీలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శు క్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి బాట నిర్వహించి ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని ఆదేశించారు. అంగన్వాడి సేవలను, నూతన సిలబస్ ద్వారా ఇస్తున్న ప్రత్యేక బోధనను గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తూ నమోదును పెంచాలని అన్నారు. అంగన్వాడీలో ప్రీస్కూల్ పూర్తి చేసిన పిల్లలందరి జాబితా మండల విద్యాధికారులకు సమర్పించాలని సూచించారు. ఈ జాబితాలో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరేలా ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రైవేటు భవనాల్లోని అంగన్వాడీ కేంద్రాలన్నీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మార్చాలని ఆదేశించారు. ఇప్పటికే మార్చాల్సిన అంగన్వాడి కేంద్రాలను గుర్తించామని, ప్రభుత్వ భవనాల్లో ఈ కేంద్రాలకు కావలసిన వసతులు సమకూరుస్తామని అన్నారు. 2015 నుండి 2023 వరకు పదో తరగతి ఫెయిల్ అయి చదువు ఆపేసిన విద్యార్థులందరినీ గుర్తించి వచ్చే సంవత్సరం వారు 10వ తరగతిలో ఉత్తీర్ణులైయ్యేలా అవగాహన కల్పించాలని మండల విద్యాధికాలను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులందరూ వచ్చే జూన్ నెలలో సప్లిమెంటరీ రాసి ఉత్తీర్ణులు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మండల విద్యాధికారులు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సందర్శించాలని ఆదేశించారు. అక్కడ మౌలిక వసతుల కల్పనకు గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. సమ్మర్ క్యాంపులను పరిశీలించాలని, బడిబాటపై దృష్టి పెట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో డిటిడిఓ పవన్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, సిడిపిఓలు సబితా, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, మండల విద్యాధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు.

**(మొదటి పేజీ తరువాయి)**

భూ భారతి చట్టం కింద భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టా మని, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖా స్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మే 19 వరకు ఉన్న షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, భూ రికార్డుల సమస్యలు ఉంటే ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఎలిగేడు మండలంలో ఇప్పటివరకు ప్రజల నుంచి 614 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, కోర్టు సమస్యలు, కుటుంబ వివాదాలు మినహాయించి మిగిలిన భూ సమస్యలను జూన్ 2 లోపు పరిష్కరించేలా కార్యచరణ అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బషిరుద్దన్, తహసిల్దార్ యాక్కన్న, డిప్యూటీ తహసీల్దారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మర్యాదపూర్వకంగా కలిసినారు.ఈ సందర్భంగా జస్టిస్ సుజయ్ పాల్ కి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత దేశంలో విలీనం చేయాలి

**సూర్య, హుజురాబాద్**

ఆపరేషన్ సింధూరం లో కేవలం ఉగ్రవాదుల అంతమే కాకుండా పాక్ ఆక్రమిత కాశ్మీర్ ని కూడా సైన్యం స్వాధీనం చేసుకోవాలని ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధంగా చూడకుండా ధర్మానికి, అధర్మానికి, న్యాయానికి, అన్యాయానికి మధ్య జరుగుతున్న ధర్మ పోరాటం గా చూడాలని అన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ తో యుక్తంగా అక్కడి యువత అభీష్టం మేరకు మొత్తం మన భారత దేశంలో విలీనం చేసి అఖండ భారత్ ఏర్పాటుకు పునాదులు వేయాలని కోరారు.

## రూరల్ సీఐని కలిసిన బిజెపి నాయకులు

**,సూర్య కొత్తపల్లి.........**



కరీంనగర్ రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నిరంజన్ రెడ్డిని మాజీ ఎంపీపీ కొత్తపల్లి బిజెపి నాయకులు వాసాల రమేష్, స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.

# స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ రుణాల్లో జిల్లాకు అవార్డ్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు అందించడంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి లక్ష్య సాధనలో భాగంగా ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బందిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శు క్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించి, అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. బ్యాంకులింకేజి ద్వారా స్వశక్తి సంఘ సభ్యులకు ఋణాలు ఇప్పించడంతో వారు ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. జిల్లాలో బ్యాంకు లింకేజి 2024-25 సంవత్సరం నకు గాను లక్ష్యం 7969 సంఘాలు 533.73 కోట్లు కాగా 4376 సంఘాలకు 542.30 కోట్లతో 102 శాతం ప్రగతిని జిల్లా అధికారులు సాధించారని కలెక్టర్ వెల్లడించారు. అలాగే గ్రూప్ ఫైనాన్స్ 12.48 లక్షలు ఇవ్వటంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచినందున రాష్ట్ర స్థాయిలో జిల్లాకు అవార్డు వచ్చిందని తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్, సీఈవో సెర్ప్ దివ్య దేవరాజన్ చేతుల మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లా డి ఆర్ డి ఓ, అదనపు డి ఆర్ డి ఓ, డిపిఎం తదితరులతో పాటు జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ సరిత అవార్డు స్వీకరించారని కలెక్టర్ తెలిపారు.

**- 99.74 శాతం రుణాల రికవరీ.**

బ్యాంకు లింకేజి రుణాల రికవరీలో 99.74 శాతంతో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని, 2023- 24 ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్య సాధనలో భాగంగా బ్యాంకు లింకేజి 106 శాతం సాధించినందుకు గాను జిల్లాకు అవార్డు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఎస్ హెచ్ జి లకు ఎంటర్ ప్రైజేస్ గ్రౌండింగ్ 100 శాతం చేశారని కలెక్టర్ వెల్లడించారు.

**- రుణాలతో ఆర్థిక ప్రగతి.**

మహిళా సంఘాల బాధ్యులు జిల్లాలో బ్యాంకు లింకేజి ద్వారా ఋణం తీసుకుని నూనె మిల్లులు, బిర్యాని పాయింట్స్, టిఫిన్ సెంటర్, పచ్చళ్ళు,



మిల్లెట్స్ పిండి, లడ్డు ఇతర పదార్థాలు , కిరాణం దుకాణాలు, బ్యూటి పార్లర్లు , సారీ సెంటర్స్, జిరాక్స్ సెంటర్స్ ,క్యాంటిన్, ఈవెంట్ మేనేజ్ మెంట్, డైరీ ఉత్పత్తులు, గేదెల పెంపకం వివిధ రకాల ఆధాయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆర్థిక ప్రగతి సాదిస్తూ ముందుకు సాగుతున్నారని కలెక్టర్ తెలిపారు. పిల్లల ఉన్నత విద్యాభ్యాసానికి కూడా రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఇందిరా మహిళా శక్తి లక్ష్యం ఈ 2025-26 సంవత్సరం డిసెంబర్ లోపు పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాని ప్రథమ స్థానంలో ఉంచాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శేషాద్రి, అదనపు అధికారి శ్రీనివాస్, డిపిఎంలు సీసీలు జిల్లా సమాఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల




## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులసమావేశం శుక్రవారం జరిగింది ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ విద్యాశాఖ కార్యధర్శి యోగితారాణా ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రధాన కూడల్లలో జన సంచారం ఉన్నచోట సమావేషాన్ని నిర్వచాలనే సమాచారం మేరకు ఈ కార్యక్రమన్ని చేపట్టామని జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమం మొదలౌతుందని ప్రతి శుక్రవారం తల్లిదండ్రులు, టీచర్ల సమావేశం నిర్వహించాలని గ్రామాల్లో పంచాయతీ కార్యాలయం లేదా జన సమీకరణ ఉన్న ప్రాంతాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంను నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, స్వయం సహాయక బృందాలు సభ్యులతోపాటు అంగన్‌వాడీ ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించాలని సూచించారు. జూన్ ఆరో తేదీన మెగా పీటీఎంను నిర్వహించాలని తెలిపారు. శుక్రవారంతో పాటు జూన్ ఆరో తేదీన పీటీఎంలను నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదయ్యేలా చూడాలని అన్నారు. విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగొండ సత్యనారాయణ ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాంస్కృత సారధి కళాకారుల కళా ప్రదర్శన

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం లక్ష్మీ పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో,తెలంగాణ సాంస్కృతిక సారథి గడ్డం శ్రీనివాస్ కళా బృందం కళాప్రదర్శన ఇచ్చారు.వేసవి కాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు వేసవికాలంలో తల పాగ టోపీ ధరించాలి, అరగంట కొక్కసారి మంచి నీరు తాగాలి, ఉదయము సాయంత్రము పనుల్లోకి వెళ్ళాలి వడ దెబ్బ తగిలితే అప్రమత్తమై దవాఖానకి వెళ్ళాలి. వృద్దులు పిల్లలు గర్భిణీలు బాలింతలు ఎండలో తిరుగవద్దు. అదికమైన ఎండలు వడగాలుల తీవ్రత దృశ్య ప్రజలందరూ అప్రమత్తతమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గ్రామ గ్రామాన ప్రజలను అప్రమత్తం చేయుటకు సారథి కళాకారులు విస్తృతమైన ప్రచారం చేయాలని సూచించారు.ప్రజలు వేసవి కాలంలో తీసుకో వలసిన జాగ్రత్తలు తప్పకుండా పాటించాలనీ కూలి పనికి వెళ్ళేవారు ఉదయం సాయంత్రం పనులు చేసుకోవాలనీ ఎండలో పని చేసేటప్పుడు బయటికి వెళ్లినప్పుడు తల పాగ టోపి గొడుగు మంచినీరు వెంట తీసుకు పోవాలని ఇందిరమ్మ ఇళ్లు రాజీవ్ యువవికాసం గృహ జ్యోతి ఉచిత ఇంటి వంట గ్యాసు 200 యూనిట్లు ఇంటి కరంటూ భూ భారతి సంక్షేమ పతకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ గడ్డం శ్రీనివాస్,కళా కారులు శ్రీరాముల రామచంద్రం, ఎద్మల శ్రీదర్ రెడ్డి, గుగ్గిల్ల పర్శ రాములు, వంతడుపుల గణేష్, భవాని, గ్రామ కార్యదర్శి, రైతులు, గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

## హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటిన బిఆర్ఎస్ యూత్ నాయకులు

**సూర్య బోయినపల్లి**



మండలం కోదురుపాక గ్రామంలో మొక్కలు నాటిన బిఆర్ఎస్ యువ నాయకులు నల్ల సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మా కోదురుపాక ముద్దు బిడ్డ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమంలో పాల్గొని ప్రతి సంవత్సరంలోనే ఇప్పుడు కూడా నా జన్మదినం సందర్భంగా స్నేహితులతో కలిసి మొక్కలు నాటడం సంతోషంగా ఉందని పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన భావితరాలకు బాసటగా ఉండేలా గొప్ప కార్యక్రమాన్ని మన వంతుగా విరిగా మొక్కలు నాటాలని అలాగే వాటిని పరీక్షించాలని కోరుకుంటూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**- జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ ఆధ్వర్యంలో విలేకరుల విషయాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రోజు రోజుకి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు కనీసం అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుక వస్తున్నాయని,అనుమతులు లేని పాఠశాలలపై జిల్లా విద్యా శాఖ అధికారి చర్యలు తీసుకోవడం లేదనీ ప్రశ్నించారు.జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు సీబీఎస్ఈ,ఇంటర్నేషనల్, ఒలింపియాడ్,ఐఐటీ,జేఈఈ,లీడ్ పేర్లతో అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తున్న పరిస్థితి ఉందనీ తక్షణమే జిల్లా విద్యా శాఖ అధికారి స్పందించి పర్మిషన్ లేని పాఠశాలను మూసి వేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు.తక్షణమే ఫీజులు నియంత్రణ చట్టం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్,జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్ తదితులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


**సూర్య తంగళ్ళపల్లి**



బద్దెనపల్లి గ్రామంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు గుగ్గిళ్ళ అభినయ్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి అందరికీ అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోనీ లకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సిలువేరి ఎల్లయ్య,గుగ్గిళ్ళ సత్యనారాయణ,గుగ్గిళ్ళ ఎల్లయ్య,కోదాది అంజయ్య, ఎండి హెూలీయోద్దీన్, తడగొండ చంద్రయ్య, మోత్కుల పోశయ్య, కోలాపురి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు దేవాలయాలను సందర్శించిన విప్ ఆది

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ గ్రామంలో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన, సంకేపల్లి గ్రామంలో చౌడలమ్మ కళ్యాణ మహెూత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌ను ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి, చౌడలమ్మ దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని రైతు వర్గంతో పాటు ప్రజలంతా ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.

## హిందూ ఎక్త యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఈ నెల 22న కేంద్ర హెూంషాక సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్న హిందూ ఎక్తయాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్,అసెంబ్లీ కన్వీనర్ మర్త సత్తయ్య,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉప అధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పోన్ చెట్టి రాకేష్, సీనియర్ నాయకులు చిలుముల హనుమయ్య చారి, శిరిడి మల్లేశం, పత్తిపాక శ్రీనివాస్, చింత కుంటా గంగాధర్, బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య,వేములవాడ**



నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పెర్కిట్ గ్రామంలోని శ్రావణ్ కన్వెన్షన్‌లో జరిగిన వేములవాడ ఆర్డీవో సోమ రాజేశ్వర్ కుమార్తె హేమలత–వేదాంత్‌ల వివాహ వేడుకకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ ఛైర్మెన్ మనాల మోహన్ రెడ్డి, రాష్ట్ర సైడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి, జువ్వాడి కృష్ణా రావులతో కలసి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్యకర్తను పరామర్శించిన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జలగం అరవింద్ ఇటీవల పాము కాటుకు గురై హైదరాబాద్ యశోద ఆసుపత్రికిలో చికిత్స పొందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బాధితున్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయన వెంట కొలనూర్ సింగిల్ విండో ఛైర్మన్ రామ్మోహన్ రావు,కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ సాయికిరణ్, సీనియర్ నాయకులు సతీష్ గౌడ్, మామిండ్ల అంజయ్య, పెద్ది వెంకటేశం, బాబు తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ వాహనాలు వద్దు, ఆర్టీసీ ముద్దు

## - ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం - సుఖవంతం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ లో ప్రయాణం చేయడం సురక్షితం సుఖవంత మని అలాగే ప్రైవేట్ వాహనాలు వద్దు ఆర్టీసీ వాహనాలు మొద్దు అని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ మన కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కి రెండు రాజధాని ఏ సి బస్సులు ఉండేవి.ఆ తర్వాత క్రమంగా ప్రయాణికుల యొక్క మంచి ఆదరణతో కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్‌కి ప్రతిరోజు 4 బస్సులు (2AC, 2 NON AC) నడుస్తున్నాయి. అలాగే కోరుట్ల నుండి కనిగిరి పామూరు, కనిగిరి వింజ మూర్‌కి కూడా రెండు బస్సులతో మొదలయి ప్రయాణికుల మంచి ఆదరణతో 4 (NON-AC) బస్సులు నడుస్తు న్నాయి. కానీ ఈ మధ్యకాలంలో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులలో శుక్ర లేదా శనివారాలలో కోరుట్ల



నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్‌కు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి కోరుట్లకి ఈ సమయానికి వెహికల్ ఖాళీగా వెళుతుంది, వెళ్లేవారు ఉంటే కాల్ చేయండి అని మెసేజ్‌లు వస్తున్నాయి. అలాగే కనిగిరి పామూరు ఆంధ్ర సర్వీసులకు కూడా ప్రైవేట్ ట్రావెల్స్ నడుస్తున్నవి. కావున మెసేజ్‌లను చూసి కాల్ చేసి ఆ వెహికల్‌లో వెళ్ళిపోతున్నారు. అలాగే ట్రావెల్స్‌లను బుకింగ్ చేసుకుని వెళ్ళిపోతున్నారు. దీనివలన కోరుట్ల నుండి ఎయిర్ పోర్ట్‌కి వెళ్లే వారి సంఖ్య అలాగే కనిగిరి, పామూరు, వింజమూరు వెళ్లే ప్రయా ణికుల సంఖ్య తగ్గిపోయి బస్సులు తగ్గిపోయే అవ కాశం ఉంది. కావున ప్రజలందరూ కూడా ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణం చేసి సురక్షితమైన సుఖవంతమై న ప్రయాణాన్ని పొంది ఇంకా కొంచెం మంచిగా ఆదరిస్తే మరిన్ని బస్సులు పెరిగే అవకాశం కల దు. కావున ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించ కుండా ప్రతి ఒక్కరు ఆర్టీసీని ఆప్యా యతతో, ప్రేమతో ఆదరించగల రని ఆయన ప్రయాణి కులను కోరారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సప్తమ బ్రహ్మోత్సవాలు అత్యం త వైభవంగా జరుగుతున్నాయి.అందులో భాగం గా రెండవ రోజు శుక్రవారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, నిత్య అభిషేకములు, దేవదాయ శాఖ సూచన ప్రకారం ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఉదయం 10 గంటలకు 108 మాతల చే కుంకుమార్చన, అనంతరం ముఖ్య అతిథులు డాక్టర్ భోగ శ్రావణి లక్కి డీప్ డ్రా 5 గురు మాతలను సెలక్ట్ చేసి వారికి బహుమతులు



ప్రదానం చేసారు. ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతు, ప్రతి శుక్రవారం జరుగు చున్న, కుంకుమ పూజ లో అందరు పాల్గొనాలని కొరారు. అలాగే ఉత్సవాలలో అందరు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ & చైర్మన్. డాక్టర్ వడ్లగట్ట రాజన్న, అధ్యక్షులు పాలెపు శంకర్, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, సామాజిక కార్యకర్త తవుట్టు రామచంద్రం, ఉపా ధక్షులు డాక్టర్ గుడిసె వెంకటరాజం, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు, చిలుక ముక్కు విష్ణు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, పాలెపు అరుణ, భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ, భారతి, లత, పెద్ది శ్రీనివాస్, రమణయ్య, నాగేశ్వర్, రాజు, రవి, మదన్, పాల్గొన్నారు.

# ప్రయివేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడులు

**- మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**




ప్రయివేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యాబోధన ఉంటుందని మండల విద్యాధికారి లోకినీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో ఉన్నత, ప్రాధమిక పాఠశాలల ఆధ్వర్యంలోని నిర్వ హిస్తున్న ముందస్తు బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామంలోని ఇంటింటికీ ఉపాధ్యాయులతో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలలో నిష్ణా తులైన అధ్యాపకులతో ఆంగ్లంలో విద్యాబోధనతో పాటు నాణ్యమైన విద్య ను అందిస్తున్నామని అన్నారు.ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, మినరల్ వాటర్, ఉచిత దుస్తులు,పుస్తకాలు అందిస్తుందని, విద్యా ర్థులకు అవగాహన కోసం కంప్యూటర్ శిక్షణ, డిజిటల్ క్లాసులు నిర్వహి స్తుందని అన్నారు.ఈ అవకాశాలను విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని, ప్రయివేటు బడుల్లో దొరుకుతున్న చదువు మన ప్రభుత్వ పాఠశాలలో దొరుకుతుందని, ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థు లను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో సిరికొండ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు రవీం దర్, భారతి, జయ లక్ష్మి,భోగ శ్రీధర్, అంబటి రవి, ఎం సాయి రెడ్డి, చంద్ర శేఖర్ రావు, చౌడాల విష్ణు, గంగాధర్, రాజశేఖర్, హరినాథ్, రవీందర్, చంద్ర మౌళి, రాజేష్, మాహేశ్, మహేందర్, రమేశ్, ప్రసన్న, దీప్తి, అంగాన్ వాడి కార్యకర్తలు పద్మాంజలి,అనుష భారతి, రజిత, విద్యా ర్థులు ,గ్రామస్తులు తోట గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉన్నత వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ప్రభాకర్

**- ఆయన మృతి తీరనిలోటు**

**సూర్య మెట్‌పల్లి**



మంచి న్యాయ వాదిని ఉన్నత వ్యక్తిత్వం ఉన్న ఒక సభ్యున్ని బార్ అసోసి యేషన్ కోల్పో యిందని అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. న్యాయవాది గోరుమం తుల ప్రభాకర్ మృతికి శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతా ప సభ ఏర్పాటు చేసారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, పది సంవత్సరాల న్యాయవాద వృత్తిలో ప్రభాకర్ మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు అందరితో స్నేహపూర్వకంగా ఉండేవాడని, ఆయన మరణం తోటి న్యాయవాదుల్ని శోక సముద్రంలోలో ముంచి వేసిందన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ, ప్రభా కర్ న్యాయవాదిగా మంచి పేరు తెచ్చుకుంటున్న క్రమంలోనే, అనారోగ్యం తో అందరి మధ్య నుండి వెళ్లిపోవడం బాధాకరంగా ఉందని, వారి పవిత్ర ఆత్మ శాంతించాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం వ్యక్తం చేసారు. ఈ సంతాప కార్యక్రమంలో తోగిటి రాజశేఖర్, పసునూరి శ్రీని వాస్, పడిగేలా శ్రీనివాస్, రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాసన్, బర్ల లక్ష్మణ్, ఏలేటి నరేందర్ రెడ్డి, పుప్పాల లింబాద్రి, గడ్డం శంకర్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, ఎలుముల రాం బాబు, వేముల సునీల్, దయ్యా రాజారాం, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీని వాస్, బక్కూరి రమేష్, చిప్ప జనార్ధన్, పసునూరి సుదర్శన్, తెడ్డు ఆనంద్, జేడి సుధాకర్, మన్నె గంగాధర్, మగ్గిడి నర్సయ్య, హరిభూషన్, ఉడుత ప్రశాంత్, మార్క వంశీ, తుల రాజేందర్, చింతకుంట శంకర్, తెడ్డు సురక్ష, సంకోజీ తనూజ, ఒజ్జెల శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే సన్మానం


**సూర్య మెట్‌పల్లి**



ఇటివల నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రింట్ మీడియా కార్యవర్గాన్ని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, గౌరవ అధ్యక్షులు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ,ఎం.డి సమియోద్దీన్, జాయింట్ సెక్రెటరీ పింజరి శివ,కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్, పోనుగాని మహేందర్, ఆదిల్ పాషా, భాషెట్టి హరీష్, ఎండి సోహెల్, ఎండి హైమద్, ముత్యాల రమేష్, రఫీ ఉల్లా,సిరికొండ విజయసాగర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్‌లను శాలువతో సత్కరించారు.

# తాళం వేసి ఉన్న మూడు ఇళ్లలో చోరీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలో మరోసారి దొంగలు రెచ్చిపోయారు. శుక్రవా రం తెల్లవారుజామున శంకులపల్లి, శివాజీవాడ, బైపాస్ రోడ్డులో గల మూడు ఇళ్లలో చోరీ జరిగిందని బాధితులు టౌన్ పోలీసులకు ఫిర్యా దు చేశారు. ఆరు తులాల బంగారం, 16 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు ఫిర్యాదు చేయగా, టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి

**సూర్య, రాయికల్**



ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని బి.ఆర్.ఎస్ మండల కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు.శుక్రవారం పాత్రికేయుల తో ఆయన మాట్లాడుతూ నిరుపేద యువతకు స్వయం ఉపాధి పథకాలకు చేయూతనిచ్చే పథకా లను గతంలో మాదిరి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం లబ్ధిదారులను కుదించడానికి సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే అమలు చేయమని కొర్రీలు పెడుతుందని ఆరోపించారు.50శాతం మంది లబ్ధిదారులకు పాన్ కార్డు లేవని,గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు అన్నారు. ప్రభు త్వం నిరుద్యోగులకు చేయూత అందించేందుకు యువ వికాసం పథకాన్ని గతంలో మాదిరి అమలు చేయాలని కోరారు.

# మానవత్వం చాటుకున్న సబ్ ఇంజనీర్

**- మహిళకు రక్తదానం చేసిన విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**




అత్యవసరంగా రక్తదానం చేసి ప్రాణభిక్ష పెట్టి మేడి పల్లి మండలం మన్నెగూ డెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదాత సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ వైద్యులు, ఉద్యోగులు, రోగి బంధు వులు, మిత్రులు అభినందించారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణం లోని రేని ఎమర్జెన్సీ, క్రిటికల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మెట్‌పల్లి మండ లం వెల్లుల్ల గ్రామానికి చెందిన రాజుబాయి అనే మహిళకు అత్యవ సరంగా ఓ నెగటివ్ రక్తం అవసరం అని వైద్యులు చెప్పడంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్ రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమా ర్‌ను సంప్రదించగా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను సంప్రదించారు. స్పందించిన సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మెట్ పల్లిలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేశారు. మన్నె గూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్ర సాద్‌ను బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజనీకర్ రెడ్డి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ - సుర్గి శ్రీనివాస్,రక్తదాతఅనుసంధాన కర్త ఉదయ్ కుమార్, విద్యుత్ ఉద్యోగులు, రోగి బంధువులు, స్నేహితులు అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య ఓదెల**



ఓదెల మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ వేణు శుక్రవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓదెల మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు నాలుగు లారీల స్టాక్ మిల్లులకు పంపుతున్నామని, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంట వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్ల తర్వాత ఈఎస్ఐ డాక్టర్ నియామకం

## - ఫలించిన యూనియన్ కృషి

**సూర్య పాలకుర్తి**



ఈఎస్ఐ డాక్టర్ నియామకం కొరకు కాంట్రాక్ట్ కార్మిక సంఘం చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. మూడు సంవత్సరాల తర్వాత స్థానిక ఈఎస్ఐ ఆసుపత్రికి డాక్టర్ నియామకమయ్యారు. గడచిన మూడు సంవత్సరాల క్రితం నుండి డాక్టర్ లేక కార్మికులు వారికుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యూనియన్ అధ్యక్షునిగా గెలిచిన తర్వాత కౌశిక హరి డాక్టర్ నియామకం కొరకు అలుపెరుగని పోరాటాన్ని ప్రారంభించారు. ఆయన నాయకత్వంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ ఇతర క్రియాశీలక నాయకులు బత్తిని సతీష్, సాందవేని రాజయ్య, ముల్కనూర్ శ్రీధర్ తదితరులు తీవ్ర కసరత్తును చేశారు. అధ్యక్షుడు కౌశిక హరి ఆదేశాల మేరకు ఎన్టిపిసిలో ఉన్న ఈఎస్ఐ మేనేజర్‌ను కలిసి డాక్టర్ నియామకం కొరకు మెమోరాండం ఇచ్చారు. అంతేకాకుండా వరంగల్లో ఉన్న ఉన్నత అధికారులకు కూడా సమస్య తీవ్రతను ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా వివరించారు. సుమారు 1000 మంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డాక్టర్ లేకపోవడం వల్ల వైద్యం ఆశించిన మేరకు అందడం లేదని వారు పదే పదే ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ టి పి సి ఈఎస్ఐ మేనేజర్ నాగేశ్వరరావు కూడా సమస్య ను పై అధికారుల దృష్టికి తీసుకుపోవటంలో తన వంతు పాత్ర పోషించారు. దీంతో ఈఎస్ఐ కార్పొరేషన్ స్పందించి బసంత నగర్ ఈఎస్ఐ ఆసుపత్రికి గత మూడు రోజుల క్రితం సురేష్ అనే వైద్యున్ని నియమించారు. కాగా సుదీర్ఘకాలం తర్వాత డాక్టర్ నియామకం కావడం పట్ల కార్మికులు యూనియన్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కౌశిక హరి చేసిన కృషి ఫలితంగానే కొత్తగా డాక్టర్ రావడం జరిగిందని కార్మికుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. శుక్రవారం కార్మిక నాయకులు ఈఎస్ఐ మేనేజర్ నాగేశ్వరరావును కూడా ఎన్టిపిసిలో కలిసి తమ హర్షం వ్యక్తం చేశారు. సహకరించినందుకు ఆయనను సన్మానించారు అంతేకాకుండా కర్మాగారంలో కార్మికులు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ అడ్వైజర్ బత్తిని సతీష్ తోపాటు ఇతర నాయకులు సందేవేని రాజయ్య ముల్కనూరు శ్రీధర్, కొమ్ము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన ములకలపల్లి వాసుల దశాబ్దాల కల

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ముల్కలపల్లి వాసుల కల అయినా రేషన్ షాప్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో నెరవేరింది. దీంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు.వివరాలకు వెళితే జూలపల్లి గ్రామ పంచాయతీ పరిదిలోని ములక లపల్లి వాసులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న జూలపల్లికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునేవారు గ్రామానికి చెందిన తీగల రాజయ్యతో పాటు పలువురు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జిల్లా కలెక్టర్ ద్వారా ములకలపల్లికి రేషన్ షాపును కేటాయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి శ్రీధర్ బాబు చిత్రప టానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల రాజయ్య మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా జూలపల్లి నుండే సరుకు లు తెచ్చుకునే వారమని ప్రస్తుతం గ్రామంలో రేషన్ షాప్ ఏర్పడడంలో మంత్రి శ్రీధర్ బాబు కీలకపాత్ర వహించాలని ఆయనకు గ్రామ ప్రజల తరఫున ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోలెపల్లి దశరథం, గున్నాల శ్రీనివాస్ చిరంజీవి, గౌడ్, మందనమ్మ, తీగల వరలక్ష్మి వడ్డే మల్లికాంబ గుడిసెల లక్ష్మి దుర్గమ్మ అనూష తీగల సరోజన గొల్లపల్లి కుమార్ బొల్లెపల్లి వెంకటేశం పల్లి సదయ్య నాగరాజు స్వరూప మోత్కూరి కుమార్, వడ్డేపల్లి సతీష్ వడ్డేపల్లి నరసయ్య పులి రాయసం మెట్టు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ తండాలో పోలీసుల కార్డెన్ సర్చ్

**సూర్య పాలకుర్తి**



మండలంలోని బామ్లా నాయక్ తండా రాజీవ్ తండాలో శుక్ర వారం బసంత నగర్ పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఎస్ఐ ఆర్ స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 20 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ ఆర్ స్వామి ఈ సందర్భంగా గ్రామ స్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు డయల్ 100తో పాటు మిగతా సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అపరిచితులకు అవకాశం ఇవ్వ ద్దని ఎలాంటి అనుమానపు సమాచారం ఉన్న తమను సంప్రదించాలని కోరారు. కాగా ఎస్ ఐ ఆర్ స్వామి అంతకుముందు పోలీస్ స్టేషన్లో తన సిబ్బంది అందరికి యూనిఫామ్ అందజేశారు. ప్రోత్సాహక ఉద్దేశంతోనే తన సిబ్బందికి యూనిఫామ్ అందజేయడం జరిగిందని ఎస్సై స్వామి వివరించారు.

# చర్చలు సఫలం... సమ్మె విరమణ...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బకాయి వేతనాలు చెల్లించాలని రైల్వే కాంట్రక్ట్ కార్మికులు వారం రోజులుగా చేస్తున్న సమ్మెను శుక్రవారం జరిగిన చర్చలు సఫలం కావడంతో కార్మికులు విరమించుకున్నారు. నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో వారం రోజులుగా రైల్వే కాంట్రాక్టు కార్మికులు సమ్మె బాట పట్టారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ జోనల్ అసిస్టెంట్ కమిషనర్ పాల్వాయి రవి, కృష్ణమోహన్, రామగుండం కమర్షియల్ ఇన్స్పెక్టర్ కార్తీక్ ఇతర రైల్వే అధికారులతో చర్చలు జరపగా నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలలో రెండు నెలల వేతనాలను శుక్రవారం చెల్లించగా, మిగతా రెండు నెలల వేతనాలను ఈ నెల 12వ తేదీన చెల్లిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు తెలిపారు. ఈ నేపథ్యంలో సమ్మెను విరమించుకుంటున్నారు ప్రకటించారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందని ముత్యం రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ లక్ష్మి, రాజలింగం, అమృత, అరుణ, మల్లయ్య, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తున్న డ్రగ్స్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




మాదకద్రవ్యాలకు అలవాటు పడితే తమ పిల్లల బంగారు భవిష్యత్తు చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉందని నశాముక్త భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మర్రిశ్యామల అన్నారు. శుక్రవారం పెద్దపల్లి మండలం గుర్రంపల్లి లో ఉపాధి హామీ కూలీలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ ప్రమాదకరమైన మాదకద్రవ్యాల జోలికి తమ పిల్లలు వెళ్లకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు.డ్రగ్స్ సంస్కృతి పట్టణాల నుండి పల్లెలకు సైతం విస్తరించుతున్న నేపథ్యంలో తమ పిల్లలను నిత్యం గమనిస్తూ ఉండాలని సరదా కోసమో, సంతోషంగా అలవాటైన డ్రగ్స్ అనేకరకాల మానసిక రుగ్మతలకు కారణం అవుతూ చివరకు దుఃఖంతో అంతమవుతుందని పిల్లల బంగారు జీవితాన్ని నాశనం చేస్తుందని తెలియజేశారు. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపడం వలన తమ పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించవచ్చని అన్నారు. డ్రగ్స్ అమ్మడం కొనడం చట్టరీత్యా నేరమని టోల్ ఫ్రీ నెంబర్ 14446కి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, 150 మంది గ్రామ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# పదోన్నతితో స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుంది

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ గౌస్ ఏఎస్ఐగా పదోన్నతి పొందగా శుక్రవారం పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్ పదోన్నతి చిహ్నాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహిం చాలని అన్నారు. అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా ప్రమోషన్ పొందిన గౌస్‌ను సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

**సూర్య ఓదెల**

ఓదెల మండల ప్రజలను, రైతులను పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ హెచ్చరించారు. రోడ్లపై వడ్లను, మొక్కజొన్నలను ఆరబెట్టడం లేదా నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోవడం మరియు తీవ్రమైన గాయాలు అయ్యే అవకాశం కలదు కావున గుండ్లపల్లి నుంచి గుంపుల గూడెం వరకు, ఓదెల నుంచి కొలనూర్ వరకు గల డబల్ రోడ్డు ఇతర రహదారులపై రైతులు వడ్ల కుప్పలను పోయడం, వడ్లను నేర్పడం వడ్ల కుప్పలపై పర్దాలు పరిచి రాళ్లు పెట్టి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించరాదన్నారు. వడ్ల కుప్పలను రోడ్డుపై నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని, వడ్ల కుప్పల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగితే అ వడ్ల కుప్పల యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.

# సాక్షి ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడిని ఖండించిన జర్నలిస్టులు

## - జగిత్యాలలో పాత్రికేయుల నిరసన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటిపై పోలీసుల దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జగిత్యాల జర్నలిస్టులు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద పాత్రికేయులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి నోటీసు లేకుండా విజయవాడలోని ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేసిన ఏపీ పోలీసుల తీరును ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉన్నత న్యాయస్థానాల దృష్టికి తీసుకువెళ్లాలని జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్‌లు నిర్ణయించాయన్నారు. నిజాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళుతున్న




కారణంగా జర్నలిస్టులను భయపెట్టి అదుపులో పెట్టుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఏపీ పోలీసులు కార్డన్ సెర్చ్‌లో భాగంగా బలవంతంగా ఇంట్లో చొరబడి తనిఖీలు చేశారని ఆరోపించారు. కేవలం రాజకీయ కక్షపూరిత కుట్రలో భాగంగానే సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డిని ఇబ్బంది పెట్టాలన్న వ్యూహంలో భాగంగానే తనిఖీలు చేశారని విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని జర్నలిస్టులు, ఎడిటర్లను నియంత్రించుకోవాలనుకోవటం మతిలేని చర్యగా భావిస్తున్నాం అన్నారు. తనిఖీలుగా పేరు చెప్పినా మేం అది దాడిగానే భావిస్తున్నామని. ఏపీ పోలీసుల తీరుపై అన్ని యూనియన్లు, ప్రెస్‌క్లబ్ లు ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేశాయన్నారు. ఏపీలో జర్నలిస్టులపై మొదలైన పోలీస్ వేధింపులను తక్షణమే ఆపకపోతే జాతీయ స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు

# భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు

**సూర్య,రాయికల్**

ఆపరేషన్ సిందూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కశ్మీర్ లో పహాల్గామ్ ఘటన తరువాత ప్రతి భారతీయునిలో ఆవేదనకు ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పైన భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం అనేది భారత్ శక్తి యుక్తులకు నిదర్శనమన్నారు. భారత సైనిక దళాలు 'ఆపరేషన్ సిందూర్' పేరిట



పాకిస్థాన్,పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన నేపథ్యంలో వారికి భారతీయులు ప్రతి ఒక్కరు మద్దతు తెలుపాలన్నారు. ఇండియా - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి,భారత భూభాగానికి,దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని,ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,కుర్మ మల్లారెడ్డి,ఎలిగేటి అనిల్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, నాయకులు మచ్చ నారాయణ,గాజెంగి అశోక్, వాసం దిలీప్,చింతకుంట సాయికుమార్, బొమ్మకంటి నవీన్, సుమన్, భరత్, మహేష్, పవన్,అశోక్, రంజిత్ అర్చకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## టిబి ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహనా సదస్సు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల సమీకృత జిల్లా అధికారు ల సముదాయంలోనీ కార్యాలయం లో శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యం లో జిల్లాలో వైద్యాధికారులకు ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కు టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం క్రింద వంద రోజుల కార్యచరణ గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధికి గురి అయ్యేటువంటి అవకాశం ఉన్న వలనరబుల్ పాపులేషన్ ను గుర్తించి జిల్లాకు పంపించవలసిందిగా ఆదేశించారు. 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు, పొగ త్రాగేవారు, ఆల్కహాల్ త్రాగడం,పొగాకు తినడం, డయాబెటిస్ ఉన్నటువంటి వారిని గుర్తించి వివరాలు అందించాలని తెలిపారు. ఆ తర్వాత 100 రోజులలో వారందరినీ స్క్రీనింగ్ చేసి స్పూటం పరీక్షలు చేయడం, ఎక్స్రే లు తీసి టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఒకవేళ నెగటివ్ వచ్చినట్లయితే టీబి ప్రివెంటివ్ థెరపి ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన, వైద్యాధికారులు, డిపిఓ రవీందర్ అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## సింగరేణి స్క్రాప్ తో...అర్చరీ స్టాండ్ నిర్మాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో సింగరేణి స్క్రాప్ తో ఆర్చురీ స్టాండ్ నిర్మాణం చేశారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియం లో ఆర్చురీ (విలు విద్య) క్రీడల్లో స్టాండ్ లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వర్ల్డ్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యదర్శి వడ్లకొండ సునీల్ ప్రసాద్ కోరడం జరిగింది. దీంతో ఓసీపీ-1 మెకానికల్ ఫోర్ మెన్ జక్కుల దామోదర్ రావు, వెల్డర్ రమేష్, ఫిట్టర్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, దిలీప్, శ్రీనివాస్ లు కలిసి సింగరేణి స్క్రాప్ తో ఈ స్టాండ్ ను నిర్మించారు. బయట ప్రాంతంలో ఈ పరికరం చేస్తే సుమారు లక్ష ఖర్చు అవుతుంది. ఈ స్టాండ్ ను నిర్మించినందుకు ఉద్యోగులను జిఎం నరేంద్ర సుధాకరరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, హెచ్ఓడి జి.వి.సత్యనారాయణ, సెక్షన్ ఇంచార్జ్ ఏంఏ.అజీజ్ లు అభినందించారు.

## సైన్యానికి తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ సంఘీభావం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పహల్గాం దురాగతానికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ సంఘీభావం వ్యక్తం చేసింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో భారత సైన్యానికి సంఘీభావంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు జరిపారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న భారత దేశానికి,భారత సైన్యానికి ప్రతి భారతీయుడు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. భారతదేశ ఆడ బిడ్డల నుదిటి సింధూరంను తుడిచి వేయలనుకునే ఉగ్రమూకలకు ఆపరేషన్ సిందూరే సమాధానమన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్ విజయవంతం సంబరాల కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు,సత్యనారాయణ, దిండిగాల విఠల్, దేవేందర్ రావు,నారాయణ, ఇంద్రయ్య, సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఇక్బాల్, యాకూబ్ హుస్సేన్, జాన్సన్,కరుణ,విజయ లక్ష్మి,రాధ, జిల్లా, డివిజన్, మండల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో జూనియర్ కళాశాల మంజూరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామం లో కస్తూరిబాయి గాంధీ పాఠశాలలో జూనియర్ కళాశాల మంజూరు అయినట్లు స్పెషల్ ఆఫీసర్ మంజుల తెలిపారు. ఎంపీసీ, కంప్యూటర్ సైన్స్ గ్రూపులు మంజూరు అయ్యాయి. ఎంపీసీ గ్రూపులో 40 సీట్లు, కంప్యూటర్ సైన్స్ గ్రూపులో 40 సీట్లు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. జూనియర్ కళాశాల మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు విద్యార్థినులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, 10 వ తరగతి షార్ట్ మెమోతో కేజీబీవీ రామగిరి పాఠశాలలో తమ పేర్లు నమోదు చేసుకోగలరని తెలిపారు.

## ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరెట్ పట్టా అందుకున్న జిల్లా వాసి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మెట్టు సంయుక్త ప్రతిష్టాత్మమైన ఉస్మానియా యూనివ ర్సిటీ, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈమె డా. అశోక్ పర్యవేక్షణలో దళిత మహిళల రక్షణ కు సంబందించిన అంశం పై పరిశోధన పూర్తి చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ డాక్టరేట్ ఇచ్చింది. సంయుక్త డాక్టరేట్ సాధించినందుకు ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి పరిశోధకులు సంతోషం వ్యక్తం చేశారు. తన భర్త సహకారంతోనే ఈ డాక్టరేట్ సాధించానన్ని ఆమె సంతోషంతో తెలియజేశారు.

## జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ఎదుట బైఠాయించి బీర్పూర్ వాసి నిరసన

### - అటవీ భూములు కాపాడాలని డిమాండ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయం ఎదుట బీర్పూర్ మండల కేంద్రానికి చెంది న సలికె మురళి శుక్రవారం బైఠాయి ంచి నిరసన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం గుట్ట కింది ప్రాంతంలో సుమారు 20 ఎకరాల అటవీ భూమి ఆక్రమించి అక్రమంగా సాగు చేసుకుంటున్నారని గత మూడు నెలల క్రితం డి ఎఫ్ వో కు ఫిర్యాదు చేశానని, ఇప్పటి వరకు అధికారులు చర్యలు తీసుకోలేదన్నాడు. ఫారెస్ట్ బీటు, సెక్షన్ అధికారులు ఎకరానికి రూ 20,000 తీసుకుని భూముల సాగుకు సహకరిస్తున్నారని ఆరోపించాడు. ఇప్పటికైనా అధికారులు బీర్పూర్ మండలంలోని అటవీ భూములను కాపాడాలని లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తానని హెచ్చరించాడు.

## మజ్జిగ పంపిణి చేసిన కూన గోవర్ధన్

**సూర్య మెట్‌పల్లి**



వేసవి కాలం దృశ్య వ్యవసాయ మార్కెట్ యార్డు లో రైతులకు, హమాలిలకు, వివిధ విభాగాల కూలీలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మజ్జిగ పంపిణీ చేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,కోట దుర్గ రాజ్,కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్,మొగిలి రాజేందర్, బైండ్ల శ్రీకాంత్,ముద్దం ప్రశాంత్,మజ్జు,కోరే రాజు,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

## హెూంగార్డు రామచంద్రంకు ఘన సన్మానం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల పోలీస్ స్టేషన్ లో గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి,వృత్తినే తన ఇంటి పేరుగా మార్చుకున్న హెూంగార్డు రామచంద్రం ఇటీవల పదవి విరమణ చేసిన సందర్భంగా ఇటిక్యాల గ్రామంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ హెూంగార్డు రామచంద్రం పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనకు జీతం లేనందున తన కుటుంబ బరువు బాధ్యతలు ఎక్కువ అవుతున్నందుకు,ప్రతి నెల పింఛన్ ఇవ్వాల్సిందిగా బీసీ సంఘాల తరపున ముఖ్యమంత్రి ని కోరుకుంటు న్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు రొట్టె శ్రీధర్,కన్వీనర్ అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,కార్యవర్గ సభ్యులు,బీసీ సంఘాల నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం నేరుగా సంప్రదించండి

**- సిఐ కరుణాకర్**

**సూర్య, హుజురాబాద్**

హైదరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఎవరైనా తమకు న్యాయం కోసం నేరుగా తనను సంప్రదించవచ్చని, ఎవరి పైరవీలు అవసరం లేదని హుజురాబాద్ నూతన టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. శుక్రవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా ఉండడం జరుగుతుందని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎటువంటి వారైన ఉపేక్షించేది లేదని అన్నారు. పెద్ద మనుషులు పంచాయితీల పేరుతో ప్రజలను



ఇబ్బంది పెడితే తాను సహించనని అన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో సహకరించాలని అన్నారు.

ఈ సమావేశంలో ఎస్ఐ యూనస్ అలీ పాల్గొన్నారు.

**- సిఐకి పలువురు సత్కారం**


హుజురాబాద్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్‌ను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, పోచమ్మ గుడి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ బండారి సదానందం, సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు, ఉమాపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై చర్యలు తీసుకోండి

**- రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్లకు ఫిర్యాదు చేసిన బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు**

**సూర్య, కరీంనగర్**

"ఆపరేషన్ సింధూర్"ను అగౌరపరిచే విధంగా, సైనికుల సాహసాన్ని కించపరుస్తూ, ఎగతాళి చేసే విధంగా ఫేస్ బుక్ ద్వారా సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యలు చేసిన శాతవాహన యూనివర్శిటీ ప్రొఫెసర్ సుజాత సూరేపల్లిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం రోజున కరీంనగర్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గవర్నర్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మెయిల్, పోస్ట్ ద్వారా ఫిర్యాదు ఆ లేఖలను పంపించారు. "ఆపరేషన్ సిందూర్"పై సోషల్ మీడియాలో ఫేస్ బుక్ ప్లాట్ ఫామ్‌పై (సింధూరం అంటే రక్తసింధూరం లాంటిదా? నేనేదో భక్తి, పూజ, శుభానికి సంకేతం అనుకునేదాన్ని యుద్ధాలు, శవాలను, శకలాలను మిగులు స్థాయి కానీ శాంతిని కాదు) అనే వ్యాఖ్యలతో తెలంగాణ విద్యా కమిషన్ సలహాదారు సభ్యురాలు సుజాత సూరేపల్లి వ్యాఖ్యలు



చేశారని ఫిర్యాదులో తెలిపారు. ఆపరేషన్ సింధూర్ పట్ల యావత్ భారతదేశం, ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు ఆనందంతో ఉంటే ఉన్నత హోదాలో, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ స్థాయిలో ఉన్న సుజాత భారతీయుల మనోభావాలు దెబ్బతినే విధంగా, సైనికుల సాహసాన్ని కించపరుస్తూ, వెటకారంగా, పరిహాసంగా, ఎగతాళి చేసే విధంగా వారు ఫేస్ బుక్‌లో పోస్టు చేసిన వ్యాఖ్యలు ఉన్నాయనిపేర్కొన్నారు. ఇండియన్ ఆర్మీకి, దేశానికి సంబంధించిన ముఖ్యమైన "ఆపరేషన్ సింధూర్" విషయంలో సుజాత సురేపల్లి వ్యవహరించిన తీరుపై, వారు చేసిన పోస్ట్ వ్యాఖ్యలపై పై తగిన విచారణ జరిపి, దేశ గౌరవాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియా వేదికగా ఫేస్ బుక్‌లో పోస్టులు పెట్టినందుకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి తగిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి, గవర్నర్‌లను బోయినపల్లి ప్రవీణ్ రావు కోరారు.

# డ్రగ్స్‌ను నిర్మూలించినప్పుడే యువతను కాపాడుకుంటాం

**- జేఏసీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రలో భాగంగా జేఏసీ,మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగింపు సభ నిర్వహించారు.తెలంగాణ సాంస్కృతిక కళాకారుల చైతన్య గీతాల అనంతరం జేఏసీ బాధ్యులు ఈ గ్రామాలలో డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు, లోకజ్ఞానం లేనటువంటి విద్యార్థులకు, నూతన జీవితాలను ప్రారంభించే యువతకు ఈ డ్రగ్స్‌ను అంటిపెట్టుకొని రేపటి దేశానికి పాలకులుగా, ఉద్యోగులుగా,రాజకీయ నాయకులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగవలసిన యువత అర్థాంతరంగా చనిపోవడం కుటుంబాలలో కడుపుకోతన్ని నింపుతుంది, పెళ్లి చేసుకున్న స్త్రీలు చిన్నవయసులోనే విధవరాళ్లుగా మిగిలి పోవడం సమాజాన్ని పట్టిపీడిస్తుంది. డ్రగ్స్ తీసుకొని ఆరోగ్యంగా, ఆర్థికంగా, సామాజికంగా కృంగిపోవడం ఈ దేశానికి మంచిది కాదు.



ఒకవైపు దేశానికి పాకిస్తాన్, చైనా, ఆఫ్ఘనిస్తాన్ దేశాలతో యుద్ధం పొంచి ఉంటే మన దేశాన్ని కాపాడుకోవాల్సిన యువత మత్తుకు బానిసలై చనిపోవడం దేశ శక్తిని కోల్పోతున్నాం అని అన్నారు, కాబట్టి పోలీస్, నార్కోటిక్,ఎక్సైజ్ శాఖలు డ్రగ్స్ ని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నప్పటికి అది ఇంకా విజృంభించి పల్లెలు దాకా వచ్చింది కాబట్టి సమాజంలో ఉన్న ప్రతి వర్గం పార్టీలకతీతంగా ఏకమై డ్రగ్స్‌ని నిర్మూలించినప్పుడే యువత ను కాపాడుకున్న వాళ్ళం అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కంది తిరుపతిరెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడమ్ లింగమూర్తి, హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో మధుసూదన్, మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీ నివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గం కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేప్యాల ప్రకాష్,లోకీ సంస్థ ప్రతినిధులు ఉప్పుల కుమారస్వామి,గాండ్ల పద్మ,జేఏసీ బాధ్యులు వేముల జగదీష్, తాళ్లపల్లి జగన్,తాళ్లపల్లి ప్రభాకర్, ఏపీఎం మట్టెల సంపత్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, వంగ మల్లేశం,ఎస్సై జగదీశ్వర్,సీసీ గంప సంపత్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వెంకటమల్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రజిత,హరిణి, వివోఏలు, సిఏలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఎక్తా ర్యాలీ విజయవంతం చేయాలి

**- బిజెపి మండలాధ్యక్షులు మొగిలి మహేష్**

**సూర్య, చొప్పదండి**

కరీంనగర్ వైశ్య భవన్ వద్ద ఈ నెల 22వ తేదిన సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే హిందూ ఏక్తా యాత్రలో ప్రతి హిందూ బంధువు పాల్గొని విజయవంతం చేయాలని దేశ వ్యతిరేక శక్తులకు సరైన సందేశం పంపాలని మండల బీజేపీ అధ్యక్షులు మొగిలి మహేష్ విజ్ఞప్తి చేశారు. చొప్పదండి పట్టణంలో హిందూ ఏక్తాయాత్ర విజయవంతం కొరకు సన్నాహక సమావేశం నిర్వహించి అనంతరం హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఈ హిందూ ఏక్తా యాత్ర కుల మతాలకు, రాజకీయ భేదాలకు



అతీతంగా జరగబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య సీనియర్ నాయకులు విలాసాగరం అంజయ్య, కళ్లెం జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్, ఎంపిడిఓకు సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల నూతన తహశీల్దార్ మంజుల, ఎంపిడిఓ శ్రీధర్ ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళు నిజమైన నిరుపేద అర్హత కలిగిన వారికే ఇవ్వాలని కోరారు. వీణవంక మండలంలోని పలు సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహ్మద్ సోయల్, గంధం బాలస్వామి, సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు మండల అనిల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాగంటి చంద్రశేఖర్, దాసరపు రాకేష్, కార్యదర్శి వొరెం అఖిల్, రామకృష్ణ, కుమార్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

33 కెవి హుజురాబాద్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మత్తుల కోసం ఈనెల 10వ తేది శనివారం రోజున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ టౌన్ ట్రాన్స్ కో ఏఈఏం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తెలిపారు. హుజురాబాద్ పట్టణం మొత్తం, బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉన్నందున ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

**సూర్య, రామడుగు**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన అమలుపరుస్తున్న విశిష్ట రైతుల గుర్తింపు కార్డులకి నమోదు కార్యక్రమాన్ని రామడుగు మండలం గోపాలరావుపేట రంగసాయిపల్లి గ్రామాల్లో సహాయక వ్యవసాయ



సంచాలకులు ఎన్. ప్రియదర్శిని సందర్శించారు.నమోదు కార్యక్రమం ప్రతి గ్రామంలో నిర్వహించబడుతుందని తప్పక రైతులు అందరు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని త్రివేదిక, ఏఈఓలు అనంతరాజు, సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

## మధురనగర్ పార్కింగ్ సమస్యలపై నిఘా

**సూర్య, గంగాధర**

గంగాధర మండలం మధురనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని చౌరస్తా వద్ద అక్రమంగా



పార్కింగ్ సమస్యలు తీర్చాలని, పై నిఘా పెట్టాలని,సెక్రెటరీ సులోచనతో శిక్షణ ఎస్సై స్వాతి చర్చించారు. గ్రామపంచాయతీ అధికారులతో కలిసి క్రాస్ రోడ్ వద్ద అక్రమ పార్కింగ్ కూరగాయలు అమ్మడం, షాపులు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని ఆక్సిడెంట్లు అవుతున్నాయని బార్డర్ ఏర్పాటు చేశారు.

## మండల మహా సభను విజయవంతం చేయాలి

**సూర్య, గన్నేరువరం**



ఈ నెల 11న గన్నేరువరంలో జరిగే సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. ఈ నెల 11వ తారీకు న ఆదివారం రోజున జరిగే మండల మహా సభను విజయవంతం చేయాలనీ దీనికి పార్టీ కార్యకర్తలు కార్మికులు రైతులు హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని సభ ను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, మండల నాయకులు పిప్పల్ల కనకయ్య, కూన మల్లయ్య, ఘర్షకుర్తి శ్రీనివాస్, బోయిని మల్లయ్య, యువజన నాయకులు మేలుగురి ఆంజనేయులు, బొమ్మకంటి ఆంజయ్య చారి, రాజమల్లు, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన చెట్లతో నిత్యం రోడ్డు ప్రమాదాలు

**- ప్రమాదాలకు నిలయంగా రాజారాంపల్లి - గోదావరిఖని రహదారి - పట్టించుకోని అధికారులు**

**సూర్య ఎండపల్లి**



రాజారాంపల్లి గోదావరిఖని రహదారి ప్రమాదాల కు నిలయంగా మారింది. ఈ రోడ్డు పై తరచూ వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతూ ఆసుపత్రి పాలవుతున్నారు. రాజారాం పల్లి నుండి పాత గూడూరు సూరారం, మారేడుపల్లి, ఉండేడ , వేమునూరు గ్రామాల మధ్య హరితహారం లో భాగంగా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి రోడ్డు మీదకి, మూల మలుపుల వద్ద గుబురు గా పెరగడం తో అటు గా వచ్చే వాహన చోదకులకు వాహనం కనబడక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో మారేడుపల్లి చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద, ముంజంపల్లి గ్రామానికి వెళ్ళే మూలమలుపు వద్ద మారేడుపల్లి, గ్రామాల మధ్యలో రోడ్డు ప్రమాదాల బారినపడి వాహన చోదకులు కాలు చేతులు విరిగి వికలాంగులుగా మారిన ఘటనలు అనేకం, గతంతో మారేడుపల్లి, ఉండేడ, వేమునూరు గ్రామాల మధ్యలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొని వాహన చోదకులు మృతి చెందారు. ముంజంపల్లి మూల మలుపు నుండి వాహనాలు అధిక వేగంతో రావడంతో మూల మలుపు వద్ద ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రహదారి పై వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, ఆయా గ్రామాల పరిధిలో ప్రత్యేకాధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ఏపుగా పెరిగిన చెట్లను తొలగించాలని, మూల మలుపుల వద్ద వేగ నియంత్రణ లను నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సింగరేణి రెస్క్యూ లోకి ఇక మహిళలు

**-పురుషులకు దీటుగా... -58 మంది దరఖాస్తులు**

**సూర్య, సెంటినరీ కాలనీ 05 :**



సింగరేణి గనులలో జరిగే ప్రమాదాలు విపత్తుల సమయంలో పనిచేసే రెస్క్యూ విభాగంలోకి ఇక మహిళ ఉద్యోగులు ప్రవేశించనున్నారు. సింగరేణి రెస్క్యూ లో ఇప్పటికి పురుషులు ఉద్యోగాలు చేస్తుండగా మహిళ ఉద్యోగులకు కూడా ఈ విభాగంలో తర్ఫీదు ఇవ్వాలని సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్, డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం) , ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్) , కొప్పుల వెంకటేశ్వర్లు(పిపి మరియు పా) లు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో సింగరేణి వ్యాప్తంగా కారుణ్య నియామకాల ద్వారా ఇప్పటికే 961 మంది మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు. వారిలో 21-30 సంవత్సరాల వయస్సు ఉన్నవారు రెస్క్యూ టీం లోకి ప్రవేశించడానికి అర్హులుగా యాజమాన్యం ప్రకటించింది. దీంతో 48 మంది అండర్ గ్రౌండ్ నుండి, 7 సర్ఫేస్ నుంచి దరఖాస్తు చేసుకున్నారు. ఈ రెస్క్యూ శిక్షణ కార్యక్రమానికి సంబంధించి, సంబంధిత విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల నుంచి సుసన్నద్ధమైన, ఆసక్తి గల ఉద్యోగులను ఎంపిక చేయాలని శుక్రవారం ఎంపిక కార్యక్రమాన్ని 8వ కాలనీ లోని ఆర్జీ-2 మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. కాగా మహిళా గ్రాడ్యుయేట్ ట్రైనీలు ఎలక్ట్రీషియన్లు జనరల్ మజ్దూర్స్, బదిలీ ఉద్యోగులు 18 మంది మహిళా ఉద్యోగులు ఈ ఎంపిక కార్యక్రమానికి హాజరైనారు, రెస్క్యూ పద్ధతులలో నైపుణ్యం పెంపు, అత్యవసర పరిస్థితులలో స్పందన తీరు అభివృద్ధి, రిస్క్ మేనేజ్మెంట్ నైపుణ్యాల అభివృద్ధి జ్ఞాపక పరీక్ష, శారీరక ఫిట్నెస్ పరీక్ష, ప్రథమ చికిత్స, వ్యక్తిగత ఇంటర్వ్యూ తదితర అంశాలపై అభ్యర్థులకు ఎంపిక చేసి శిక్షణ అందించడం జరుగుతుంది. ఈ శిక్షణ ద్వారా, సంస్థ అత్యవసర సమయాల్లో అవసరమైన సేవలను అందించడానికి, జాతీయ, అంతర్జాతీయ రెస్క్యూ పోటీలలో సింగరేణి సంస్థకు ప్రాతినిధ్యం వహించడానికి మహిళా రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయడానికి వీలౌతుందని జనరల్ మేనేజర్ రెస్క్యూ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెస్క్యూ శిక్షణ కోసం ఇప్పటికే ఈ నెల 2న మందమర్రి లో 11 మంది మహిళలకు, కొత్తగూడెం ఏరియాలలో ఏడుగురు ఎంపిక కోసం ఇంటర్వ్యూ లు పూర్తి చేశామని ఆయన తెలిపారు. భూపాలపల్లిలో 19 మంది మహిళలు దరఖాస్తు చేసుకోగా ఈ నెల 13 వ తేదీన ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఉపరితల, ఓపెన్కాస్ట్ మహిళా ఉద్యోగులు 3 నెలల పాటు భూగర్భ గనిలో శిక్షణ పొందేందుకు అభ్యర్థుల అభ్యర్థనను యజమాన్యం అనుమతించింది. సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నూనావత్ బలరాం నాయక్ ఆలోచనలకు అనుగుణంగా మహిళా ఉద్యోగులు ఉత్పత్తి కార్యకలాపాల నుండి రెస్క్యూ సేవల వరకు అన్ని రంగాలలో చురుగ్గా పాల్గొనాలని తద్వారా మహిళా సాధికారతకు, సంస్థ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమములో రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి మాధవరావు, మెడికల్ ఆఫీసర్ ఆదినారాయణ, డివైఎస్ఇ మూర్తి, అడిషనల్ మేనేజర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడిని ఖండిస్తూ జర్నలిస్టుల నిరసన

**సూర్య కరీంనగర్**



సాక్షి' దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటిపై పోలీసుల దాడిని ఖండిస్తూ... కరీంనగర్ లో జర్నలిస్టులు ఆందోళనకు దిగారు. నగరంలోని తెలంగాణ చౌక్ లో టీయూడబ్ల్యూజే ఐజేయూ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు నిరసన తెలియజేశారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛను హరించేలా పోలీసులు దాడి చేయడం అమానుషమని.. జర్నలిస్టులు చంద్రశేఖర్, రవీందర్, విజయసింహారావు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు, మీడియా చానల్స్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్నాయని గుర్తుచేశారు. ఏపీలో జర్నలిస్టు ఇంటిపై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారని చెప్పారు. సెర్చ్ వారెంట్ లేకుండా దాడి చేయడమేంటని ప్రశ్నించారు. కక్షపూరితంగా పాత్రికేయులను వేధించడం సమంజసం కాదన్నారు. పాత్రికేయులపై దాడులు మానుకోవాలని... లేనియెడల తీవ్రంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ ప్రధాన కార్యదర్శి కొయ్యాడ చంద్రశేఖర్, కోశాధికారి గాజుల వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విజయసింహారావు, రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యక్షులు శైలేందర్, శుకూర్, సంయుక్త కార్యదర్శి దాడి సంపత్ కుమార్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు మే 17 లోపు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్కులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్స్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో (మే 26 నుంచి జూలై 26 ) శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5000 రూపాయలు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 2500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**- ఈనెల 17 లోగా మీ సేవలో దరఖాస్తు సమర్పించాలి**

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన భూ భారతి రెవిన్యూ చట్టం, 2025 (భూమి హక్కుల రికార్డు)ను తీసుకొచ్చిందని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ఈ లైసెన్స్డ్ సర్వేయర్లను జిల్లాల్లో నియమిస్తారని తెలిపారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ ఇప్పటికే నోటిఫికేషన్ ప్రచురించిందని తెలిపారు. ఈ నెల 5 నుండి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించనుందని పేర్కొన్నారు. ఈ నెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అధికారి సహాయంతో ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం సర్వేయర్ల శిక్షణను అత్యంత జాగ్రత్తగా నిర్వహించనున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆర్మీకి సంఘీభావం గా న్యాయవాదుల ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**

భారత ఆర్మీ కి సంఘీభావం గా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్థాన్ ఇకనైనా ఉగ్రవాద చర్యలను విరమించుకోవాలని, లేని పక్షంలో భారత ఆర్మీ తగిన రీతిలో జవాబు చెప్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యతిపతి అరుణ్ కుమార్, ఎర్రోళ్ల రమేష్, అందే వెంకటేశ్వర రావు, భాను కిరణ్, బాగోతం కుమారస్వామి, నల్ల భూమి రెడ్డి, కంకణాల అమరేందర్ రెడ్డి, యెంగల లింగమూర్తి, కలకోటి శ్రావణ్, తాళ్లపల్లి కుమార్, జక్కుల శ్రీనివాస్, మోరే కళ్యాణ్, చిదురాల శ్రీనివాస్, బొంగొని హరికృష్ణ, గుర్రాల వెంకట కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మానాల రైతువేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**సూర్య మల్యాల**

మల్యాల మండలం మానాల రైతు వేదికల్లో శుక్రవారం రైతులకు సాగు నీటి యజమాన్యం పంట మార్పిడి వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వ్యవసాయ పాలిటెక్నిక్ , జగిత్యాల శాస్త్రవేత్తలు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం భాగంగా డా. ఇ. రజినీకాంత్, అగ్రోనోమి శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి చెట్లను పెంచడం హార్యవరణాన్ని కాపాడడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. వరి పంటలో నీటి తడులు పంట ఏ ఏ దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయవచ్చు అనే అంశం మీద రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను పర్యావరణాన్ని



కాలుష్యం కాకుండా చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడవచ్చు అని అంశాల మీద అవగాహన కల్పించారు. డా. ఎన్ సాయినాథ్, మృత్తిక శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల మాట్లాడుతూ రైతులకు యూరియా మరియు ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళ మరియు పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యత, లాభాలు మరియు వివిధ పంటల్లో విత్తన శుద్ధి చేసుకునే విధానాలు, విత్తన శుద్ధికి పంటల వారిగా వాడవలసిన మందులు వాటి మోతాదుల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ రైతులు వరి కాల్చకుండా నేలలో కాలియదున్నాలని మరియు చీడ పీడల నివారణ కు వేసవిలో లోతు దుక్కులు దున్నలని సూచించారు. అదేవిధంగా వేసవిమొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు .గ్రామపంచాయతీ ఆవరణలో ఉసిరి చెట్లు నాటి నాటారుఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎ.మంజుల ఎన్ కారుణ్య కుమార్, ఇ. శ్రీనివాస్ మరియు మాజీ ఉప సర్పంచ్ ఇ. రాజన్న, లోహియా కంపెనీ ప్రతినిధి ఎన్. అనిల్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పంట సాగుపై అవగాహన

## వ్యవసాయ అధికారి రజిత

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని యూసఫ్ నగర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఆయిల్ ఫామ్ పంట సాగు విధానంపై వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీహరి%d%హార్టికల్చర్ ఆఫీసర్ రజిత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు కోసం ప్రత్యేకంగా రాయితీ కల్పిస్తుందని అదేవిధంగా డ్రిప్ పరికరాలు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామని తెలిపారు. కావున రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు విశిష్ట సంఖ్య ఆన్లైన్లో నమోదు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను ఉపయోగించుకొని ఆయిల్ ఫామ్ సాగు చేయాలన్నారు. అదేవిధంగా రైతులందరూ రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, నాయకులు రైతులు బోండ్ల గంగరాజు, లక్ష్మీ నరసయ్య, మరిపెల్లి శేఖర్, గద్దం శేఖర్ రెడ్డి, ఏషాల గంగాధర్, కరిపె తుక్కయ్య, అజయ్, మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధురాలు మృతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన మామిడి రాజు భాయి (85) అనే వృద్ధురాలు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు రాయికాల ఎస్సై సుదీర్ రావు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం మృతురాలు గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేక ఈ నెల 5న కుటుంబ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇంటిలో నుండి వెళ్ళి,తిరిగి ఇంటికి రాకపోగా మృతురాలి మనవడు మామిడి సంజీవ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తుండగా మృతురాలి బంధువులు ఆమె గురించి వెతుకుతుండగా శుక్రవారం రాయికల్ గ్రామ శివారున గల వ్యవసాయ బావిలో పడి చనిపోయి ఉండడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించి,మృతురాలు మతిస్థిమితం సరిగా లేనందున ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయి ఉండవచ్చునని మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## సమిష్టి కృషి.. పట్టణ అభివృద్ధికి మేలు

### - మున్సిపల్ కమిషనర్ మనోహార్

**సూర్య,రాయికల్**

మున్సిపల్ సిబ్బంది సమిష్టి కృషి వల్లే రాయికల్ పట్టణ అభివృద్ధి కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ టీ. మనోహార్ అన్నారు. 2024 25 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పన్నుల వసూళ్ల లో రాయికల్ మున్సిపల్ టాప్ టెన్ లో నిలవడంతో రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కమిషనర్ రాయికల్ మున్సిపల్ అధికారులను సిబ్బందిని అభినందించి మున్సిపల్ పట్టణ అభివృద్ధికి గాను 1కోటి20 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేశారు. దీంతో పన్నుల వసూళ్లలో ప్రతిభ చూపిన మున్సిపల్ సిబ్బందిని,అధికారులను మున్సిపల్ కమిషనర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పన్ను వసూళ్లలో రాయికల్ మున్సిపల్ అధికారుల పనితీరు అభినందనీయమని,సిబ్బంది అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే పట్టణాభివృద్ధి సులభతరం అవుతుందని,పన్ను వసూళ్లలో మున్సిపల్ అధికారులకు సహకరించిన పట్టణ ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు అధికారులు సమన్వయంతో పని చేస్తే ప్రజా సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని ఆయన అన్నారు. 2025- 26 సంవత్సరానికి గాను ఎర్లీ బర్డ్ పథకం ద్వారా 5 శాతం రాయితీ తో పన్నులు 33 శాతం కు పైగా వసూలు జరిగాయని రానున్న రోజుల్లో సైతం పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి, ఆర్. ఐ అశోక్, బిల్ కలెక్టర్లు,వార్డు అధికారులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేశం కోసం పోరాడుతున్న సైనికులు బాగుండాలని పూజలు

### - తక్కల్లపల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య - కథలాపూర్**



దేశం కోసం పోరాడుతున్న సైనికులకు ఎ ఆపద రావద్దని మండలంలోని తక్కల్లపల్లి లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాకిస్తాన్ ఉగ్రవాదులపై చేస్తున్న ఆపరేషన్ సింధూర్ విజయ వంతం కావాలని, ఈ పోరాటంలో భారత సైన్యం దిగ్విజయంగా విజయం సాధించాలని, సైనికులకు ఎలాంటి ఆపద కలగకుండా ఉండాలని,పాకిస్తాన్ ఉగ్రవాదుల చర్యలను తిప్పికొట్టేలా భారత సైన్యంకు మనో స్థైర్యాన్ని ఇవ్వాలని దేవున్ని కోరుకున్నామని తెలిపారు. పోరాటంలో వీర మరణం పొందిన తెలుగు వీర జవాన్ మురళీ నాయక్ కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మురళీ, మాజీ సర్పంచులు మొలిగే శ్రీనివాస్, మేడిపల్లి సాయి రెడ్డి, తోట గంగరెడ్డి పటేల్, అల్లకొండ నవీన్,పొన్నం నరేందర్, జిల్లా రాజు, బర్రె లాలయ్య, కోట లక్ష్మి నర్సయ్య, మిట్టపల్లి లక్ష్మా రెడ్డి, కుర్మ రవీందర్, గుగ్గిళ్ళ అశోక్,రాజేందర్, వెంకటేశ్వర్లు, పోచం పల్లి లక్ష్మీ రాజం ఉన్నారు.

## భారత విజయోత్సవ ర్యాలీ

**సూర్య పెగడపల్లి**



పాకిస్తాన్ పై భారత్ సేనలు చేస్తున్న సింధూర్ ఆపరేషన్ విజయోత్సవానికి మద్దతునిస్తూ పెగడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా నుండి బతికపల్లి గ్రామం వీధులలో సాయంత్రం జయహో జనతా జవాన్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఆర్మీ జవాన్ బురుగు జలపతి మాట్లాడుతూ పెహల్గాం జరిగిన ఉగ్రవాదుల దాడికి బదులుగా సింధూర్ దాడిలో తీవ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసిన భారత దేశ రక్షణ శాఖ, మహిళ ఆఫీసర్లకు కు విజయం సాధించి సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలు మానుకొని ఇకనైనా బుద్ధిగా ఉండాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ విజయోత్సవ ర్యాలీలో రిటైర్డ్ ఏఎస్ఐ కంఠం మల్లయ్య, న్యాయవాది క్యాస రఘునందన్ రెడ్డి, మూల గోపాల్ రెడ్డి, క్యాస జితేందర్, బూరుగు తిరుపతి క్యాస సాగర్, అజయ్, శ్రావణ్, బూరుగు మధు సందీప్, రాజు, గణేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**కొడిమ్యాల సూర్య**



కొడిమ్యాల మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కళ్లెపెల్లి చంద్రయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించారు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి ని చూసి స్థానిక యువకులు మిత్రులు అందరూ కలిసి ఇరవై వేల రూపాయలు జమచేసి మృతుడు చిన్న కూతురి పేరు పై పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి అకౌంట్ పాస్ బుక్ ని వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, చిరంజీవి, అజయ్, శంకర్, సురేష్, సతీష్ పాల్గొనడం జరిగింది.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

### - ఆర్డీవో జీవాకర్ రెడ్డి

**సూర్య -కోరుట్ల**



వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని కోరుట్ల ఆర్డీవోవయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ జీవాకర్ రెడ్డి హెచ్చరించారు.శుక్రవారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం అవగాహన వాల్ పోస్టర్లను,కరపత్రాలను ,స్టికర్లను ఆర్డీవో ఆవిష్కరించారు.అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ వృద్ధులసంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందన్నారు.చట్టం లోని ముఖ్య అంశాలను వాల్ పోస్టర్లు,కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న సీనియర్ సిటిజెన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ను,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం కార్యవర్గాలను ఆర్డీవో అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.రాజమని,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,,కోశాధికారి ఎన్ లక్ష్మీ నారాయణ, అసోసి యేట్ అధ్యక్షుడు రాజేశ్వర్,గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో అక్రమ షెడ్లను తొలగించాలి.

### - విశ్వహిందూ పరిషత్ నాయకుల డిమాండ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ప్రధాన కూడళ్ల వద్ద అక్రమ షెడ్లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు శుక్రవారం విశ్వ హిందూ పరిషత్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రధాన కూడళ్ల వద్ద ఎక్కడ పడితే అక్కడ రోడ్లకు అడ్డంగా షెడ్లను నిర్మించడంతో ప్రజలకు, ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. గతంలో కూడా రోడ్డు ప్రమాదాలు జరిగాయని, కావున మున్సిపల్ అధికారులు స్పందించాలని అన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు అక్రమంగా షెడ్లను నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీ జిల్లా అధ్యక్షులు బొయిని పద్మాకర్, సీనియర్ నాయకులు ఏసిఎస్ రాజు, పట్టణ అధ్యక్షులు జిట్టవేని అరుణ్ కుమార్, బిజెపి నాయకులు సిరికొండ శ్రీనివాస్, అంకర్ సుధాకర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, విద్య టకుర్, కిషోర్ సింగ్ , కోశాధికారి మమిదల రాములు, భజరంగ్ దళ్ కన్వీనర్ పాదం మహేందర్, నవ్వోతు సురేష్, పోరండ్ల భిక్షపతి, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో

# కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతంకై ప్రచారంలో భాగంగా శుక్రవారం సింగరేణి ఆర్జీ-3 పరిధిలో ఏ ఎల్ పి గని వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు హెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్,ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, టి ఎస్ యు ఎస్ రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి, ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షుడు జి రాములు, టి ఎన్ యు సి రాష్ట్ర నాయకులు ఏడుకొండలు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను అమ్మకానికి పెట్టిందని బొగ్గు పరిశ్రమను సజీవంగా సమాధి చేస్తుందని సింగరేణిలో కొత్త బావులకు అనుమతించకుండా కట్టడి చేస్తున్నదని, బొగ్గుకు రేటును పెంచుకోకుండా అడ్డుపడుతుందని, ప్రైవేట్ ఆధానిల బొగ్గును అధిక ధరకు కొనుగోలు చేస్తున్నదని అంబానీ,ఆదాని లాంటి మోడీ మిత్రులకు దేశవ్యాప్తంగా బొగ్గు



పరిశ్రమలు అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను తీసుకు వచ్చిందని బొగ్గు పరిశ్రమ రక్షణ కోసం సింగరేణి బొగ్గు గనులను కాపాడుకునేందుకు మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి గని కార్మికులు పాల్గొనాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు.10 కేంద్ర కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పరిశ్రమల రక్షణ కోసం,ఉద్యోగ భద్రత కోసం, అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 26 వేల రూపాయల వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న జరుగు సార్వత్రిక సమ్మెకులో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె పిలుపులో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక భాగస్వామిగా ఉందని మే 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం సింగరేణి కార్మికులకు ఉందని గుర్తు చేశారు. సార్వత్రిక సమ్మెలో పిలుపులో సింగరేణి గని కార్మికులను భాగస్వాములను చేసేందుకు సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీలు అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెను విజయవంతం చేసేందుకు పూనుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు ఈ నరేష్, బి అశోక్, ఐ రాజేశం, క్రాంతి,ఎం రాయమల్లు,ఎస్ రవీందర్, తొట్ల రాయమల్లు, దుర్గం పోచయ్య, బీరయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్లక్ష్యం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలి

**- టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి దామెరసత్యం**

**సూర్య, ఇల్లంతకుంట**

పంచాయితీరాజ్ వ్యవస్థలను నిర్లక్ష్యం చేసిన పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన 2024-26 సంవత్సరమునకుగా సభ్యత్వం పొందిన పార్టీ శ్రేణులకు రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దామెర సత్యం పార్టీ డిజిటల్ సభ్యత్వ కార్డులను అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, అందుకోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని,



తెలుగుదేశం పార్టీ పైన కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని, అందుకోసం ఇప్పటినుండి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పంచాయితీరాజ్ వ్యవస్థలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని గ్రామాలలో పాలకవర్గాలు లేకపోవడం వలన అభివృద్ధి కుంటు పడిందని, తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక స్థానాలు గెలుచుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కన్వీనర్ గజభీంకార్ ఎల్లోజి, సీనియర్ నాయకులు చల్ల ప్రతాప్, అనుపురం చిరంజీవి, శ్రీనివాస్, కుమ్మరి నర్సయ్య, ఇమ్మడోజు మల్లికార్జున్, మహిళా నాయకురాళ్లు వసంత రాజవ్వ కులాల లక్ష్మి తారవ్వ అనసూయ తిరుపతమ్మ తదితర పార్టీ నాయకులు వున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

**- సీఐ వీర ప్రసాద్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత పది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా మరోసారి మద్యం తాగి వాహనాలు నడపకుండా ఉండేందుకు తనిఖీల్లో పట్టుబడిన వారి చేత ప్రమాణం చేయించి అనంతరం వారికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన 100మందికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావద్దని వాహనదారులకు సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పదే పదే పట్టుబడినా వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలింగ్ అనంతరం పట్టుబడిన వారినీ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సీఎం సహాయనిధి...

**- పలువురు లబ్ధిదారులకు చెక్కులు అందజేత**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్**

**సూర్య, గంభీరావుపేట**



పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పలువురు లబ్ధిదారులకు రూ. 1లక్ష 70వేల సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ, ఆపద సమయంలో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్ సోషల్ మీడియా ఇన్చార్జి శంకర్ మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య నాయకులు రాజశేఖర్ నాంపల్లి జంగం రాజు రాజు గౌడ్ ప్రసాద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన గుండా వరలక్ష్మీ, గొట్టం మయాంక్ (18) కుటుంబాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నీలం శేఖర్, మాజీ ఎంపిటిసి అయిలవేణి



రాజేందర్ తదితరులు ఉన్నారు.

## 11న నిర్వహించే సభను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ పరిధిలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టీయూ) ఆధ్వర్యంలో జనరల్ బాడీ సెక్షన్ కార్యదర్శి కె.రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ జనరల్ బాడీలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో రెండు సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ల విలీన సభ భూపాలపల్లిలో ఈనెల 11న జరగబోతుందని, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి ఇకనుండి ఒకే సంఘం ఐక్యమై కార్మికుల సమస్యలపై పోరాడుతుందని, భూపాలపల్లి లో జరిగే విలీన సభలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్టీయూ నాయకులు ఈ.లింగయ్య, ఎస్.నాగరాజు, జి.స్వామి, ఆర్.మదనమ్మ,పెద్ద లక్ష్మి,రజిత, రాణి,అక్క పాక రాయమలు,రేశ్వంతు పాల్గొన్నారు.

## సిమెంట్ కంపెనీ సెక్యూరిటీని అప్రమత్తం చేసిన పోలీసులు

**సూర్య పాలకుర్తి**



బసంత నగర్ పోలీసులు స్థానిక అల్ట్రాటెక్ సిమెంట్ వర్క్స్ సెక్యూరిటీ సిబ్బందిని భారత్ పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అప్రమత్తం చేశారు. ఎస్ ఐ ఆర్ స్వామి తన సిబ్బందితో కలిసి స్థానిక సిమెంట్ వర్క్స్ సెక్యూరిటీ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికల పైన నిఘా పెట్టాలని ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కంపెనీ వచ్చే వారి వివరాలు సేకరించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సెక్యూరిటీ ఉన్నతాధికారులు రవీందర్ రెడ్డి వెంకటస్వామితో పాటు సూర్య తేజ సెక్యూరిటీ ఇంచార్జ్ నరసయ్య సూపర్వైజర్లు తిరుపతి,కృష్ణ, అనిల్, ఆర్కే మూర్తి, శ్రీనివాస్, అరుణ్ తోపాటు కంపెనీ సెక్యూరిటీ గార్డ్స్ హాజరయ్యారు. హెచ్ఆర్ అధికారులు సదానందం శ్యామ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

## హెచ్ సి ఏ క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉచిత శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని డిజిఎం (పర్సనల్) డి.కిరణ్ కుమార్ అన్నారు. ఆర్జీ-1 డివిజన్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరాన్ని డిజిఎం(పర్సనల్) డి.కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. బ్యాటింగ్, బౌలింగ్ చేసే యువ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ముఖ్యంగా సెల్ ఫోన్ వినియోగించి సమయం వృథా చేసుకోరాదని సూచించారు. ఈ శిబిరం కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఆగం రావు, ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు ఆధ్వర్యంలో క్యాంపు ఇంచార్జి డి.కిరణ్ కుమార్ యాదవ్తో పాటు క్యాంప్ సీనియర్ కోచ్ ఏం. సుదేష్ కుమార్, జ్ జూనియర్ కోచ్ ఏం.శేఖర్, క్రీడాకారులు రవి, శ్రీనాథ్, రాజ్ కుమార్, అంజి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్

**- పట్టుకొని కేసు నమోదు చేసిన శిక్షణ ఎస్సై సతీష్**

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలో గురువారం రాత్రి అనుమతి లేకుండా అక్రమంగా టిప్పర్లో తరలిస్తున్న మట్టి వాహనాన్ని రామడుగు శిక్షణ ఎస్ఐ ఏ సతీష్ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం సూర్యప్రతినిధితో మాట్లాడుతూ అక్రమంగా తరలిస్తున్న మట్టి ఇసుక వాహనాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయండి

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

**సూర్య రామడుగు**



రామడుగు మండలం బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర వాల్ పోస్టర్నుఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ మే 22న జరిగే హిందూ ఏక్తా యాత్రలో హిందూ బంధువులు అందరూ పాల్గొని హిందువుల ఐక్యత ను చాటి చెప్పాలని కోరారు.ప్రతి ఒక్క హిందూపార్టీ లతోకులలతో సంబంధం లేకుండా హిందూ బంధువులందరు సంఘటితం అయ్యి స్వచ్ఛందంగా వేలాది సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కరినగర్ పార్లమెంట్ సభ్యులుకేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, పీఠాధిపతులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ప్రతి ఒక్క హిందూ హాజరు అయి ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, మండల ఉపాధ్యక్షులు అంబటి నర్సింగరావు, కళ్లెం శివకారు, పాకల అంజిబాబు, బద్ధం లక్ష్మారెడ్డి, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాంసీనియర్, నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు బొమ్మకంటి భాస్కర్ చారి, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, మండల కార్యదర్శి సిరిమల్ల మదన్ మోహన్, బూత్ కమిటీ అధ్యక్షులు రాగం కనకయ్య,ఉత్తేమ్ కనుకరాజ్,వేముల శ్రీనివాస్ నాగి లచ్చయ్య,మంద రాజశేఖర్,కత్తి సాయి, వడ్లూరి రాజేందర్ పాల్గొన్నారు.

# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కలెక్టర్ విస్తృత పర్యటన

## - అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ లలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పర్యటించారు. రామగుండం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా వీధి వ్యాపారుల కోసం నిర్మిస్తున్న భవనం, పికే.రామయ్య కాలనీలోని రోడ్డు నిర్మాణ పనులు, రాజీవ్ రహదారి వద్ద డ్రైనేజీ పనులు, సి.ఎస్. ఆర్ క్లబ్ వద్ద అగ్నివీర్ శిక్షణ కేంద్రం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నిర్దిష్ట అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీధి వ్యాపారుల కోసం నూతనంగా రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు కలెక్టర్ పరిశీలించి, స్థానికులకు ఇక్కడ అవకాశం కల్పించాలని, దీనిని పూర్తి చేసేందుకు అవసరమైన మరో రూ.30 లక్షలు మంజూరు చేస్తూ రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా పి.కే రామయ్య కాలనీలో నిర్మించిన రోడ్డు నిర్మాణ పనులు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న హెచ్.కే.ఆర్. డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించి, పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సి.ఎస్.ఆర్. క్లబ్ జవహర్ నగర్ స్టేడియం పక్కన 126 మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న శిక్షణ కేంద్రం అగ్ని వీర్ యువ శక్తిని పరిశీలించి అభ్యర్థులకు నాణ్యమైన భోజనం, విద్య, మంచి శిక్షణ అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర పారిశుధ్యం, అభివృద్ధి, పన్ను వసూలు వంటి పలు అంశాల పై రివ్యూ చేశారు. ఎర్లీ బర్డ్ స్కీం కింద ఆస్తి పన్ను వసూలు రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిచిన రామగుండం నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ అభినందించారు. తదుపరి రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి నిర్ణీత సమయంలో పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం హెడ్ క్వార్టర్ లోని పెద్ద చెరువు పక్కన ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ భూమిని శుభ్రం చేసి మట్టితో నింపాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జ్ ఆర్.డి.ఓ సురేష్, ఈఈ రామన్, తహసిల్దార్ ఈశ్వర్, ఇతర అధికారులు ఉన్నారు.

# నివేషశన స్థలాల ఈఎన్సి కోసం మంత్రి పొంగులేటికి వినతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన నివేశన స్థలాలకు ఈఎన్సి ఇప్పించాలని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని ప్రెస్ అకాడమిలో జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో హుజురాబాద్ లోని జర్నలిస్టులకు గత ప్రభుత్వం మంజూరు చేసిన నివేషన స్థలాలకు ఈఎన్సి ఇప్పించి క్లియరెన్స్ చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, రవీందర్ లు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి జర్నలిస్టులకు పంపిణీ చేసిన నివేశన స్థలాలకు నీటిపారుదల శాఖ ద్వారా ఈఎన్సి ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఆయన చాంబర్ లో కలిసి జర్నలిస్టుల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...హుజురాబాద్ జర్నలిస్టుల నివేషన స్థలాల సమస్యను తొందంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఇటీవల మరణించిన హుజురాబాద్‌కి చెందిన పత్తి విష్ణువర్ధన్ రెడ్డి, బాణాల శ్యాంసుందర్, ముజాహిద్ ఖాన్ కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, శాశ్వత అంగవైకల్యం పొందిన జడల చిరంజీవిలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన సమిండ్ల రామమ్మ (70) గత నాలుగు రోజుల క్రితం మరణించగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఉప సర్పంచ్ ఓరెం భానుచందర్‌తో పాటు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పైదిమళ్ళ శ్రీనివాస్ కుమారుని వివాహ విందు వేడుకలు గ్రామంలో జరగగా శుక్రవారం ఆహ్వానం అందుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆ గ్రామానికి చేరుకొని విందుకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## జిల్లా అదనపు కోర్టు మంజూరికై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వినతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ కోర్టు సముదాయంలో జిల్లా అదనపు కోర్టు ఏర్పాటు కోసం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం హుజురాబాద్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని సిఎం, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిల దృష్టికి తీసుకొని వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రమేష్, న్యాయవాదులు మోరె కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### - పిఏ మోహన్ కూతురు వివాహానికి హాజరైన సత్యం

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం దేశరాజుపల్లి వసుధ కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే పిఏ మోహన్ బాబుకూతురు వర్ష మణిదీప్ రెడ్డి వివాహం జరిగింది. ఈ నూతన వధూవరులను చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరై ఆశీర్వదించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ జడ్పి హై స్కూల్ ఆధ్వర్యంలో "బడి బాట"

**సూర్య, చొప్పదండి**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్నకొండ జడ్పి హై స్కూల్ వారు బస్టాండ్ ఆవరణలో పేరెంట్ టీచర్స్ మీటింగ్ - బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కానుగంటి రాజమౌళి మాట్లాడుతూ మన పాఠశాల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాల లో ఉన్న వసతుల గురించి ఉన్నత విద్యావంతులై కనీసం 25 సంవత్సరాల అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నామని తెలిపారు. తరగతి గదులలో ఐ ఎఫ్ పి ప్యానల్స్- డిజిటల్ బోర్డ్స్ వినియోగం, గణిత, సైన్స్ టాలెంట్ టెస్టులు చెకుముకి పరీక్షలులో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు సాధించిన విద్య ప్రగతి గురించి వివరించారు. అలాగే జిల్లా కలెక్టర్,జిల్లా విద్యా శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సైన్స్, గణిత ఒలంపియాడ్ లో సిల్వర్ మెడల్స్ జిల్లా స్థాయిలో తీసుకురావడం, క్రీడలు, 10వ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత గురించి తెలియచేసారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ తమ్మడి లక్ష్మణ్, పాఠశాల స్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ మర్రి చంద్రశేఖర్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై రాహుల్ రెడ్డి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలో వాహనాలను ప్రొహిబిషన్ ఎస్ఐ రాహుల్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను వసూలు చేస్తున్నట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లితండ్రులు ఇవ్వొద్దని సూచించారు.

# ప్లాస్టిక్ వాడితే చట్టపర మైన చర్యలు

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లు లలో నిల్వ ఉంచిన పదార్థాలు, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర పాలక అధికారులు శుక్రవారం తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు టిఫిన్ సెంటర్లు లకి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ , నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 18000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు



వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది, ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో %ాజుపీ%-2019 చట్టం ప్రకారం జరిమానా విధించ పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ , బాలే అశోక్ లు,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది హేమంత్, రాజు , జవాన్ రమేష్ పాల్గొన్నారు.



## కరీంనగర్ డెయిరీవారు రైతు బిడ్డ కు పుస్తె మట్టెలు అందజేత.

**సూర్య, ఇల్లంతకుంట.**

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన పాడిరైతు ఏగుర్ల అయిలయ్య-సుగుణ కూతురు వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తే మట్టెలను అందజేశారు. సూపర్వైజర్లు చిట్టి వెంకట్రామిరెడ్డి,గుర్రం సతీష్ రెడ్డిలు మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని, అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తే మట్టెలు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు అవారు మల్లయ్య,సెక్రటరీ శ్రీహరి,పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న పాల కృష్ణమూర్తి వారి తండ్రి పాల నర్సయ్య 40వ వర్ధంతి పురస్కరించుకొని కలవచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పాల కృష్ణ మూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. గత వర్షకాలంలో వర్షానికి ఇల్లు కూలడం వల్ల ఇప్పుడు వారికి ఇల్లు కూడా సరిగా లేదని సింగరేణి యువ బలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సహాయం చేయడం జరిగిందన్నారు. మేము సహాయం అందించే కుటుంబాలు ఆరోగ్యరీత్యా, వయస్సు భారం వల్ల పని చేసుకోలేక ఇబ్బంది పడే వారికి, పని చేస్తే గాని పూట గడవని వారిని గుర్తించి సహాయం చేస్తున్నామని తెలిపారు. మేకల మారుతి యాదవ్ దాతలను తీసుకురావడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని తెలిపారు. అనంతరం గంట వెంకటరమణారెడ్డి మరియు మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో చేస్తున్న సేవ కార్యక్రమాలు అమోఘమని మాజీ వార్డు సభ్యులు రెండ్ల కుమారస్వామి తెలిపారు.అలాగే సహాయం చేసినందుకు పాల కృష్ణ మూర్తి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, మేకల మారుతి యాదవ్, బూరుగు రాజు, కొంతం బాపు,మామిడి హరీష్,బిరుదు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉన్నత పాఠశాల లో ఉచిత పాలిసెట్ కోచింగ్ విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య గారి ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల, సెక్టార్-3 లో ఏప్రిల్ 10 నుంచి నెల రోజుల నుండి ఉచిత పాలిసెట్ కోచింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు పాఠశాలలో నిజమైన పాలిసెట్ ఎగ్జామ్ కి తీసిపోకుండా ఓ.ఎం.ఆర్. పద్ధతిలో గ్రాండ్ టెస్ట్ నిర్వహించటం జరిగింది. వందకి పైగా విద్యార్థులు ఈ కోచింగ్ లో భాగంగా శిక్షణ పొంది వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారని డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి మరియు పాఠశాల కరెస్పాండంట్ ఎస్. అనిల్ కుమార్ తెలిపారు. కోచింగ్ లో పాల్గొన్న విద్యార్థులకు రోజుల వారీగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఇట్టి పరీక్షలు విద్యార్థుల సామర్థ్యాన్ని ఎంతగానో మెరుగు పరుస్తాయని పాఠశాల ప్రిన్సిపాల్ సుందర్ రావు అన్నారు.



## మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు మహర్దశ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో 'టీసీఎస్ ఐయాన్' మంథని జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ను ప్లేస్ మెంట్ సక్సెస్



ప్రోగ్రాం(పిఎస్‌పి) కింద ఎంపిక చేసింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస (టిసిఎస్) కి అనుబంధ సంస్థ అయిన టీసీఎస్ అయాన్ ప్రారంభమైన తర్వాత దేశంలోని ఒక కళాశాల విద్యార్థుల శిక్షణ కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ఇదే తొలిసారి. టీసీఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి రామస్వామి తో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ విషయమై పలు దఫాలు చర్చించి మంథని కాలేజీని ఎంపిక చేసేందుకు ఒప్పించారు. మంథని జేఎన్టీయూ లోని అన్ని విభాగాల విద్యార్థులకు టీసీఎస్ అయాన్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. కళాశాల నుంచి మొదట వంద మందిని ఎంపిక చేసి వారికి 20 వారాల పాటు స్వల్పకాలిక కోర్సులు నిర్వహిస్తుంది. ఇందులో సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు ఆయా సబ్జెక్టులకు సంబంధించిన నైపుణ్య శిక్షణలు ఉంటాయి. ముంబాయి నుంచి వచ్చే ఫ్యాకల్టీ నిపుణులు ప్రత్యక్షంగా, ఆన్లైన్ మోడ్ లో శిక్షణ అందిస్తారు. ఈ కోర్సులన్నీ టీసీఎస్ ఐయాన్ పూర్తి ఉచితంగా అందిస్తుంది. సంస్థతో ఎంప్యానెల్ అయిన 3,000 కు పైగా కంపెనీలు శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతిభావంతులను ఉద్యోగ ఖాళీల్లో భర్తీ చేసుకుంటాయి.



## జిల్లా మున్నూరు కాపు సంఘానికి 50 లక్షలకై కలెక్టర్ కు సిఫార్సు

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు రుణపడి ఉంటాం**

**- జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘానికి 50 లక్షల రూపాయల నిధుల మంజూరుకై కలెక్టర్కు సిఫార్సు చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ తెలిపారు.అందుకు సంబంధించిన లేఖను శుక్రవారం కలెక్టర్కు అందించారు.ఎన్నో సంవత్సరాలుగా కలలు కన్నా మున్నూరు కాపు కళ్యాణ భవనం సహకారం చేస్తున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘ కార్యవర్గ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి అమీరిశెట్టి మల్లారెడ్డి ఉపాధ్యక్షులు పుప్పాల రాజేష్ చిన్నం తిరుపతి సంయుక్త కార్యదర్శి దొనకంటి గంగాధర్ రైతు అధ్యక్షులు ఎలిసెట్టి గంగారెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త కోలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పంపిణీ చేసిన భూమికి హద్దులు చూపించండి.

**- పెద్ద లింగాపూర్ అంబేద్కర్ సంఘ సభ్యుల వినతి.**

**సూర్య, ఇల్లంతకుంట**

మండలం పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘ సభ్యులు తహసీల్దార్ ఫారుఖ్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ 1978లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దళితులకు నివాస స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా కొన్ని ప్లాట్లకు సంబంధించి భూసేకరణ చేసి పంపిణీ చేయకుండా అలాగే వదిలేశారని గత రెండు సంవత్సరాల క్రితం దళితులు అప్పటి ఎమ్మార్వో సర్వే చేసి హద్దులు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అదే సర్వే నెంబర్ లో ఉన్న ఒక రైతు ఈ భూమి తనదే అని ప్రభుత్వం తప్పుగా సర్వే చేసిందని కోర్టు ద్వారా అంబేద్కర్ సంఘ సభ్యులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని కాబట్టి స్థానిక రెవెన్యూ అధికారులు మరొకసారి అట్టి భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించి 1978లో ఎంతమందికి పట్టా ఇష్యూ చేశారో దానికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ%శీ% అధ్యక్షులు పసుల నరేష్ కుమార్, సీనియర్ నాయకులు పసుల వెంకన్న, గన్నే%శీ% నర్సయ్య, అంబేద్కర్ సంఘ సభ్యులు అనిల్, సంజీత్, అనిల్, శ్రీనివాస్, లచ్చయ్య, మల్లేశం,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటిన ..మాజీ ఎంపీటీసీ కట్ట భాగ్య లింగయ్య..

**సూర్య బోయినపల్లి .**

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా హరిత సేన కార్యక్రమంలో పాల్గొని నాటిన రాజన్న సిరిసిల్ల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలం తడగొండ గ్రామ మాజీ ఎంపీటీసీ కట్ట భాగ్య లింగయ్య ఇంటి ఆవరణలో వారి కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు ప్రారంభించిన గొప్ప కార్యక్రమం హరిత సేన భావితరాల భవిష్యత్తు కోసం మంచి ఆలోచన విధానంతో ముందుకు సాగుతున్న హరిత సేనలో మీ వంతుగా కూడా మొక్కలు నాటి వాటిని పరిక్షించాలని కోరుకుంటున్నాను. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ , బిఆర్ఎస్ నాయకులు కట్ట నర్సింగం, మున్నూరుకాపు అధ్యక్షులు బుర్ర రాజు , హరిత సేన సభ్యులు కమల్ గౌడ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు జాప్యం బిజెపి నాయకుల రాస్తారోకో

**సూర్య కోనరావుపేట**



ధాన్యం కొనుగోలు చేయడంలో జాప్యాన్ని నిరసిస్తూ కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఆందోళన చేపట్టారు. బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కోనరావుపేట-నిమ్మపల్లి ప్రధాన రహదారిపై శుక్రవారం రాస్తారోకో చేశారు.గంటపాటు ఎర్రని ఎండ లో బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నెలల తరబడి ధాన్యం కొనుగోలు చేయడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తూకం వేసిన బస్తాలను లారీల కొరత పేరుతో తరలించడంలేదని, రైస్‌మిల్లుల యజమానులతో కుమ్మక్కై కిలోకు తరుగు పేరిట దోచుకుంటున్నారని ఆరోపించారు.నెల రోజులుగా హమాలీలు లేక తూకం వేయకుండా జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిడిమాండ్ చేశారు.లారీల కొరత లేకుండా ధాన్యాన్ని మిల్లు తరలించాలని అన్నారు. విషయం తెలుసుకున్న ప్రోహిబిషన్ ఎస్సై రాహుల్ రెడ్డి సమస్య ను పరిష్కారిస్తామని రాస్తా రోకో ను విరమింపజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గోట్టే రామచంద్రం,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మహిళ అధ్యక్షురాలు తీగల జయశ్రీ,మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్ , మాజీ సర్పంచ్ లు బాపురెడ్డి,జిన్న అనిల్,నాయకులు బైరగోని సురేష్,ఎడ్ల సుధాకర్, వేల్పుల తిరుపతి, వేల్పుల మహిపాల్, తాళ్లపల్లివిజయ్,తిరుపతి,దుర్గం తిరుపతి,చల్ల జితేందర్ రెడ్డి, ముష్ణం శ్రీనివాస్ గౌడ్, ఎగ్గే మల్లేశం, సుధగోని సాయి గౌడ్, బాబు,తీగల రాజు, విజయ్,దామోదర్ రెడ్డి, వీర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ నిరుద్యోగుల...పాలిట శాపం

**- షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం అమలు చేయాలి**

**-బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారునికి సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం వల్ల అందని ద్రాక్షగానే మారుతోందని బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ తెలిపారు. వీర్నపల్లిలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ పథకం ఆయా సంబంధిత శాఖ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం ద్వారా యువత తీవ్రంగా నష్టపోతుందన్నారు. అసలు సిబిల్ స్కోర్ అంటేనే అవగాహన లేని ప్రజానీకానికి ఈ నిబంధన పెట్టడం సరి అయిన పద్ధతి కాదు అని దుయ్యబట్టారు. కరోనా కాలంలో ఆర్థిక వ్యవస్థ తినడం మూలంగా యువత ఆన్లైన్ లోన్ ల వైపు పోవడం మూలంగా క్రెడిట్ హిస్టరీ దెబ్బతిన్నది అని అన్నారు. ఏలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం అమలు చేయాలి అని కోరారు. దేశాన్ని దోచుకొని వందల కోట్లు ఎగ్గొట్టే బడా కార్పోరేటర్లు దేశాలు దాటిన లేని కండిషన్లు నిరుద్యోగ యువతకు ఎందుకన్నారు. తక్షణమే సిబిల్ నుండి నిరుపేద యువతకు మినహాయింపు ఇవ్వాలన్నారు. అటు ప్రభుత్వం ఇటు బ్యాంక్ వారు పెద్ద మనసుతో ఆలోచించాలన్నారు. సిబిల్ నిబంధన ఇటు సంక్షేమ పథకాలకు మరియు రైతు పంట రుణాలను కూడా అమలు చేయడం అనేది తెలంగాణ ప్రజానీకాన్ని దగా చేయడమే అని అన్నారు. మినహాయింపు ఇవ్వకుంటే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని ప్రశాంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిబంధనలు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు మాట్లాడాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గజ్జెల భూమరాజు,తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ లో డిఫెన్స్ మాక్ డ్రిల్

**-విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటాం -పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని:**



పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్న నేపథ్యంలో రామగుండం ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ లో భద్రతా సిబ్బంది డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొని మాట్లాడుతూ అనుకోని ఘటనలు ఏమైనా జరిగితే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని తెలిపారు. అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం, సంఘటన జరిగితే భద్రత సిబ్బంది ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తం లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనుకోని రీతిలో ప్రమాదాలు జరిగినా, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై సీపీ పలు సూచనలు చేశారు. రక్షణ దళాలు అప్రమత్తం అయి విపత్కర పరిస్థితుల్లో రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలకు, అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా స్పందించవల్సిన తీరు పై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, ఎన్టీపీసీ భద్రత ఉన్నతాధికారులు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్న జిల్లా వాసి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మెట్టు సంయుక్త ప్రతిష్టా త్మమైన ఉస్మానియా యూనివ ర్సిటీ, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈమె డా. అశోక్ పర్యవేక్షణలో దళిత మహిళల రక్షణ కు సంబందించిన అంశం పై పరిశోధన పూర్తి చేసినందుకు ఉస్మా నియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ డాక్టరేట్ ఇచ్చింది. సంయుక్త డాక్టరేట్ సాధించినందుకు ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి పరిశోధకులు సంతోషం వ్యక్తం చేశారు. తన భర్త సహకారంతోనే ఈ డాక్టరేట్ సాధించానన్ని ఆమె సంతోషంతో తెలియజేశారు.

# జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ఎదుట బైఠాయించి బీర్పూర్ వాసి నిరసన

**- అటవీ భూములు కాపాడాలని డిమాండ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయం ఎదుట బీర్పూర్ మండల కేంద్రానికి చెంది న సలికె మురళి శుక్రవారం బైఠాయి ంచి నిరసన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం గుట్ట కింది ప్రాంతంలో సుమారు 20 ఎకరాల అటవీ భూమి ఆక్రమించి అక్రమంగా సాగు చేసుకుంటున్నారని గత మూడు నెలల క్రితం డి ఎఫ్ వో కు ఫిర్యాదు చేశానని, ఇప్పటి వరకు అధికారులు చర్యలు తీసుకోలేదన్నాడు. ఫారెస్ట్ బీటు, సెక్షన్ అధికారులు ఎకరానికి రూ 20,000 తీసుకుని భూముల సాగుకు సహకరిస్తున్నారని ఆరోపించాడు. ఇప్పటికైనా అధికారులు బీర్పూర్ మండలంలోని అటవీ భూములను కాపాడాలని లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తానని హెచ్చరించాడు.

# మజ్జిగ పంపిణీ చేసిన కూన గోవర్ధన్

**సూర్య మెట్‌పల్లి**

వేసవి కాలం దృశ్య వ్యవసాయ మార్కెట్ యార్డు లో రైతులకు, హమాలి లకు, వివిధ విభాగాల కూలీలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మజ్జిగ పంపిణీ చేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,కోట దుర్గ రాజ్,కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్,మొగిలి రాజేందర్, బైండ్ల శ్రీకాంత్,ముద్దం ప్రశాంత్,మజ్జు,కోరే రాజు,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

# హెూంగార్డు రామచంద్రంకు ఘన సన్మానం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల పోలీస్ స్టేషన్ లో గత 34 సంవత్సరా లుగా విధులు నిర్వర్తించి,వృత్తినే తన ఇంటి పేరుగా మార్చుకున్న హెూంగార్డు రామచంద్రం ఇటీవల పదవి విరమణ చేసిన సందర్భంగా ఇటిక్యాల గ్రామంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శాలువాల తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ హెూంగార్డు రామచంద్రం పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనకు జీతం లేనందున తన కుటుంబ బరువు బాధ్యతలు ఎక్కువ అవుతున్నందుకు,ప్రతి నెల పింఛన్ ఇవ్వాల్సిందిగా బీసీ సంఘాల తరఫున ముఖ్యమంత్రి ని కోరుకుంటు న్నామనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు రొట్టె శ్రీధర్,కన్వీనర్ అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,కార్యవర్గ సభ్యులు,బీసీ సంఘాల నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ లో జూనియర్ కళాశాల మంజూరు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూరు గ్రామం లో కస్తూరిబాయి గాంధీ పాఠశాలలో జూనియర్ కళాశాల మంజూరు అయిన ట్లు స్పెషల్ ఆఫీసర్ మంజుల తెలిపారు. ఎంపీసీ, కంప్యూటర్ సైన్స్ గ్రూపులు మంజూరు అయ్యాయి. ఎంపీసీ గ్రూపులో 40 సీట్లు, కంప్యూటర్ సైన్స్ గ్రూపులో 40 సీట్లు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. జూనియర్ కళాశాల మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు విద్యార్థినులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, 10 వ తరగతి షార్ట్ మెమోతో కేజీబీవీ రామగిరి పాఠశాలలో తమ పేర్లు నమోదు చేసుకోగలరని తెలిపారు.

# టిబి ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహనా సదస్సు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల సమీకృత జిల్లా అధికారు ల సముదాయంలోనీ కార్యాలయం లో శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యం లో జిల్లాలో వైద్యాధికారులకు ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కు టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం క్రింద వంద రోజుల కార్యచరణ గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధికి గురి అయ్యేటువంటి అవకాశం ఉన్న వలనరబుల్ పాపులేషన్ ను గుర్తించి జిల్లాకు పంపించవలసిందిగా ఆదేశం చారు. 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు, పొగ త్రాగేవారు, ఆల్కహాల్ త్రాగడం,పొగాకు తినడం, డయాబెటిస్ ఉన్నటువంటి వారిని గుర్తించి వివరాలు అందించాలని తెలిపారు. ఆ తర్వాత 100 రోజులలో వారందరినీ స్క్రీనింగ్ చేసి స్పూటం పరీక్షలు చేయడం, ఎక్స్రే లు తీసి టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఒకవేళ నెగటివ్ వచ్చినట్లయితే టీబి ప్రివెంటివ్ థెరపి ద్వారా చికిత్స అందిస్తామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన, వైద్యాధికారులు, డిపిఓ రవీందర్ అసిస్టెంట్ మలేరి యా అధికారి సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు